

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 4-7-2025 పేజీలు: 20


## దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



- ఆయా భూముల తాజా పరిస్థితులపై
- ఈ నెల 20లోగా నివేదికలివ్వాలి
  సమీక్షా సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్టణం, జూలై 3, మేజర్ న్యూస్:** జిల్లాలోని దేవాదాయ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దేవాదాయ, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న భూముల తాలూక తాజా పరిస్థితులను తెలుపుతూ ఈ నెల (తరువాయి 2వ పేజీలో)

## నగరంలో హోరెత్తిన బీజేపీ ర్యాలీ





- ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికిన బీజేపీ నేతలు
- మాధవ్‌కు దారిపొడవునా జేజేలు పలికిన శ్రేణులు
- ఏపీలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం: మాధవ్

**విశాఖపట్టణం, జూలై 3, మేజర్ న్యూస్:** కూటమి నాయకులతో సమిష్టిగా పనిచేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి విశాఖ నగరానికి మొట్ట మొదట సారిగా విచ్చేసిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు (తరువాయి 2వ పేజీలో)



## బ్లూఫ్లాగ్ బీచ్‌కు.. బృహత్తర ప్రణాళిక

- అంతర్జాతీయ సౌకర్యాలతో అదనపు హంగులు
- మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి
- బీచ్ వాలీబాల్, బీచ్ క్రికెట్ కోర్టులు, అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు ప్రణాళికలు
- విదేశీ బీచ్‌లను తలపించేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

రాష్ట్రంలో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన ఏకైక బీచ్ రుషికొండ.. మరిన్ని హంగులద్దుకునేందుకు ముస్తాబవుతోంది. తీరానికి వచ్చే పర్యాటకులకు సరికొత్త అనుభూతులను అందించే ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఆధునిక హంగులు.. ఆకర్షణీయ రంగులతో.. ప్రపంచ స్థాయిలో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు పొందిన రుషికొండ బీచ్‌ను అత్యాధునికంగా తీర్చిదిద్దడానికి సమాయత్తమవుతోంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురువారం రుషికొండ బీచ్‌ను సందర్శించారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రుషికొండకు మరింత పర్యాటకు తాకిడి పెరిగేలా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

### బ్లూ ఫ్లాగ్ స్ఫూర్తితో..

పరిశుభ్రంగా.. సర్వాంగ సుందరంగా ఉండే బీచ్‌లకు అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చే బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్‌ని రాష్ట్రంలో దక్కించుకున్న మొట్టమొదటి బీచ్‌గా గుర్తించిన పొందినది రుషికొండ. ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్(ఎఫ్ఈఈ) అనే డానిష్‌కు చెందిన సంస్థ వరుసగా మూడేళ్లు ఈ సర్టిఫికెట్ జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బీచ్ నిర్వహణపై ఫిర్యాదులు అందడంతో బ్లూఫ్లాగ్ దూరమైంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధికి చర్యలు చేపట్టింది. దీంతో కొద్ది కాలంలోనే బ్లూఫ్లాగ్ గుర్తింపు తిరిగి వచ్చింది. సాగరతీరాలకు 33 (తరువాయి 2వ పేజీలో)

## లెక్క తేలుస్తున్నారు



- వన్‌టౌన్ ప్రధాని రహదారి విస్తరణపై
  జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలన

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖ పాత నగర ప్రధాన రహదారి విస్తరణపై వచ్చిన ఫిర్యాదులపై లెక్క తేల్చుడానికి జీవీఎంసీ కమిషనర్ (తరువాయి 2వ పేజీలో)

## బెట్టింగ్ మాఫియాపై విశాఖ పోలీసుల ఉక్కుపాదం..!


వార్త 6వ పేజీలో

# విశాఖ నగరం విజయగాథలకు ప్రతీక: మేయర్ పీలా



**విశాఖపట్నం ,జూలై 3, మేజర్ న్యూస్:** రాజ్యాంగ బద్ధత మరియు ప్రజాస్వామ్యం ను బలోపేతం చేయడం కోసం, పట్టణ స్థానిక సంస్థల నిర్వహణ,పనితీరు, మరియు విధులు నిర్వర్తించడంలో తీసుకోవలసిన సూచలను, సలహాలను, సమస్యలు, అవరోధాలను ఆదిగమించడం ఎలా అనే విషయాలు పై హర్యానా విధానసభ సహకారంతో "రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర "పై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ముఖ్యఅతిథిగా ,హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్, రాష్ట్ర స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ అతిథులుగా 2025 జూలై 3-4, తేదీల్లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ, సెంటర్-2 ఐఎంటీ మనేసర్ గురుగ్రామ్ నందు నిర్వహించిన వర్క్ షాప్ నందు గురువారం విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర మేయరు పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు తలమానికమైనటువంటి "సిటీ ఆఫ్ డెస్టిని" గా పిలువబడే విశాఖ నగరం విజయ గాథలకు, కొత్త పథకాలకు శ్రీకారం చుట్టడంలో ఎల్లప్పుడూ మొదటి స్థానంలో ఉంటుందని ,స్వచ్ఛభారత్ అభియాన్, మురుగు నీటి నిర్వహణ, సోలార్ ఎనర్జీ, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్వహణ, వ్యర్థాల నుండి విద్యుత్తు తయారీ ప్రాజెక్టు, విశాఖ నగర సుందరీకరణ పనులు మరియు పచ్చదనం పరిరక్షణ, ఇటీవల ప్రపంచ రికార్డు సాధించినటువంటి యోగాంధ్రా కార్యక్రమం నిర్వహణ, మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాల గురించి వివరించారు. నంతరం హర్యానా రాష్ట్ర స్పీకర్ హర్విందర్ కళ్యాణ్ విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,యు ఎన్ డి పి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, తదితరులు పాల్గొన్నారు.


## శివ్వాంలో కూటమి ప్రభుత్వ పాలనపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకై సుపరి పాల నలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో తోటపల్లి కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి అప్పలనాయుడుల ఆధ్వర్యంలో ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు.సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.కార్యక్రమం అనంతరం నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు, టిడిపి నాయకులు గుంట్రెడ్డి అప్పలనాయుడులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసు కోవడం జరుగుతుం దన్నారు.అదేవిధంగా సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కు తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో పల్ల సాయిరాం, తదితర నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# బృహత్తర ప్రణాళిక



కఠినమైన ప్రమాణాల పరీక్షలు నిర్వహించిన తర్వాత సర్టిఫికేట్ జారీ చేస్తారు. తీర వాతావరణం, స్నానపు నీటి నాణ్యత, పర్యావరణ నిర్వహణ, బీచ్ భద్రత, సేవలు వంటి ప్రమాణాలకు అనుగుణంగా రుషికొండ ఈ బీచ్‌కు ఆ గుర్తింపు లభించింది. అందుకే..బీచ్‌కు అదనపు హంగులు అద్దుతూ.. అంతర్జాతీయ సందర్శకుల్ని సైతం మంత్రముగ్ధుల్ని చేసేలా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది.

### అభివృద్ధి పనులకు ప్రణాళికలు

విదేశీ పర్యాటకులను సైతం ఆకర్షించేలా రుషికొండ బీచ్ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే దీనిపై సంబంధిత శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యాటకుల భద్రత, కాలుష్యరహిత పరిసరాలు, సముద్ర నీటి నాణ్యత, తీరంలోని ఇసుక మొదలైన బ్లూ ఫ్లాగ్ ప్రమాణాలకు భంగం కలగకుండా.. పర్యాటకులకు కొత్త బీచ్‌ని పరిచయం చేసేందుకు టూరిజం అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆరు నెలల్లోగా కొత్త సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం బ్లూ ఫ్లాగ్ బీచ్ పరిధిలో సౌర విద్యుత్, పర్యావరణ విద్య, పర్యాటకులు విశ్రాంతి తీసుకోవడానికి బెంచీలు, స్నానం చేయడానికి వీలుగా షవర్స్, బయో టాయిలెట్స్, గ్రే వాటర్ ట్రీట్‌మెంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, తాగునీటి ఆర్వో ప్లాంట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు కొత్త ఆలోచనలు అందించాలని నిర్ణయించారు. ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనతో పాటు మరోవైపు సందర్శకులు సాగరతీరంలో ఆడుకుంటూ.. సేదతీరేందుకు ఫుట్‌బాల్, క్రికెట్‌ని అందుబాటులోకి తీసుకురానున్నారు. అదేవిధంగా.. విశాఖ బీచ్‌కు వచ్చే ప్రతి అంతర్జాతీయ పర్యాటకుడు కోరుకునే బీచ్ వాలీబాల్ కోర్టు కూడా ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు.

# పటిష్ట చర్యలు తీసుకోవాలి

20వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని, సంక్షిష్ట పరిస్థితులకు సంబంధించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా పరిధిలోని అంశాలను, ప్రత్యేకంగా జీవీఎంసీ పరిధిలోని సమస్యలను కలెక్టర్ అధ్యక్షతన సమావేశమైన కమిటీ ముందు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ నివేదించారు. టైటిల్ డీడ్ నమోదు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, రీసర్వే నిర్వహించాల్సిన అంశాలను ప్రస్తావించారు. మ్యుటేషన్ల ప్రక్రియలో జాప్యాన్ని నివారించేందుకు, రెవన్యూ అధికారుల నుంచి సంపూర్ణ సహకారం అవసరమని కోరారు. ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లకు సంబంధించి త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని, దేవాదాయ శాఖ నుంచి ప్రతినిధిని నియమించుకొని రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జీవీఎంసీ పరిధిలోని కొన్ని ఆలయాల సమీపంలో జరిగిన రోడ్డు విస్తరణ వల్ల కోల్పోయిన భూములకు జీవీఎంసీ నుంచి టీడీఆర్లు తీసుకునేందుకు దరఖాస్తు చేయాలని చెప్పారు. పూర్ణామార్కెట్ కూడలి నుంచి సత్యనారాయణ స్వామి ఆలయానికి చేరుకునే మార్గంలో కేజీహెచ్ వైపు రెండు ప్రయివేటు దుకాణాలు వెలిశాయని, వాటివల్ల రాకపోకలకు ఇబ్బందులు కలగటమే కాకుండా ఇటీవల ప్రమాదం కూడా చోటు చేసుకుందని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చెప్పగా స్పందించిన కలెక్టర్ త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. పూర్ణామార్కెట్ ప్రాంతంలోని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం సమీపంలో పాడుబడిన భవనం ఉందని, అది భక్తులపై పడే ప్రమాదముందని ప్రస్తావించగా సంబంధిత భవన యజమానికి నోటీసులు ఇవ్వాలని, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. దేవాదాయ శాఖకు, ప్రయివేటు వ్యక్తులకు మధ్య భూములకు సంబంధించిన వివాదాలు ఉంటే రికార్డులను అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. దక్షిణ నియోజకవర్గ ప్రాంతంలో దేవాదాయ శాఖకు ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు విషయం చర్చకు రాగా సంబంధిత నివేదికలను రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదించాలని భూ పరిపాలన విభాగం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. భీమిలి లక్ష్మీనరసింహ స్వామి భూముల విషయంలో నెలకొన్న సందిగ్ధతపై విచారణ చేయాలని ఆలయ ధర్మకర్త విన్నవించగా రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు శ్రీలేఖ, సంగీత్ మాథుర్, దేవాదాయ శాఖ ఏసీ అన్నపూర్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర, సర్వే శాఖ ఏడీ సూర్యారావు, పలువురు తహశీల్దార్లు, సర్వే, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లెక్క తేలుస్తున్నారు

కేతన్ గార్గ్ రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా జగదాంబ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు విస్తరించిన రోడ్డు కొలతలను పరిశీలించారు. రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి టిడిఆర్‌లు జారీ చేసే విషయంలో సంబంధిత కొలతలలో ఎటువంటి తేడాలు లేకుండా చూడాలని చీఫ్ సిటీ ప్లానర్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ జోన్ -4 పరిధిలో గల జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు విస్తరింపజేసిన రోడ్డు కొలతలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జగదంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరించిన రోడ్డు మ్యాప్ ను పరిశీలించి, ఈ విస్తరణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో ముందుగా సూపర్ బజార్ వద్ద ఉన్న విశాలాంధ్ర బుక్ హౌస్ ప్రతినిధులతో వారి ఆస్తికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని, విశాలాంధ్ర బుక్ హౌస్ లోపల కొలతలను నిర్వహించి టిడిఆర్ జారీకి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరించక ముందు, విస్తరణ తర్వాత ఎన్ని ఆస్తులు విస్తరణలో కోల్పోయాయో అని ఆరా తీస్తూ, టిడిఆర్ లు ప్రస్తుతం జారీకి సంబంధించి ఏ స్థాయిలో ఉన్నాయని పట్టణ ప్రణాళిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్ణ మార్కెట్ పాత ప్రభాత్ థియేటర్ వద్ద, రవీంద్ర గోల్డ్ కవరింగ్ దుకాణం, ఏవీఎన్ కాలేజీ డౌన్ సమీపంలోని శ్రీ సాయి అనంతలక్ష్మి ఎంటర్ప్రైజెస్ వ్యాపారులకు సంబంధించిన ఆస్తుల కొలతలను,రోడ్డు విస్తరణ కొలతలను స్వయంగా పరిశీలించి వారి ఆస్తులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం టిడిఆర్ లు విడుదలకు సంబంధించి ఫైల్స్ యొక్క కొలతలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా టిడిఆర్ లు జారీ ప్రక్రియకు పత్రాలను సమర్పించాలని చీఫ్ సిటీ ప్లానర్ ను ఆదేశించారు.జీవీఎంసీ పరిధిలో టౌన్ సర్వే కు సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన రికార్డులను ఒక దస్త్రా కాపీనీ సమర్పించాలని ఎస్టేట్ ఆఫీసర్ పి. సన్యాసినాయుడును కమిషనర్ ఆదేశించారు. అనంతరం రవీంద్ర గోల్డ్ కవరింగ్ దుకాణం ముందు ఉన్న వ్యర్థాలను గత నాలుగు రోజుల నుండి తొలగించనందున పారిశుద్ధ నిర్వహణలో ఆలసత్వం వహించిన వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతనికి షోకాజు నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్ణ మార్కెట్ వద్ద వైజాగ్ ట్రెండ్స్, ప్రగతి ఫుట్వేర్ వ్యాపారస్తులు ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫుట్పాత్తులు పాదచారుల సౌకర్యార్థం నిర్మించామని, ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు జరిపినట్లైతే తగిన చర్యలు చేపడతామని వారికి సూచిస్తూ, నగరంలో ఫుట్పాతులను ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి ఝాన్సీ లక్ష్మి, టౌన్ సర్వేయర్ బాలకృష్ణ, టిపిఓ, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో హోరెత్తిన బీజేపీ ర్యాలీ

పెద్ద ఎత్తున ఎయిర్ పోర్టుకు చేరుకుని ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలసిన మీడియాతో ఆయన మాట్లాడుతూ నన్ను గుర్తించి అధ్యక్షుడిగా నియమించిన నరేంద్ర మోదీకి ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన తల్లిదండ్రుల ఆశీస్సులతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని వెల్లడిరచారు. రానున్న రోజుల్లో బీజేపీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన మాధవ్ కు దారిపోడవునా గజ మాలలతో ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. బాణాసంచా, పూల మాలలు, పూల వర్షం తో నీరాజనాలు పలుకుతూ విశాఖ న గర ప్రజలు అభిమానం అందించారు. భారతీయ జనతా యువ మోర్చా, భారతీయ మహిళమోర్చ, దళితమోర్చా, గిరిజనమోర్చ, కిసానమోర్చా, అఖిల భారతీయ విద్యార్థి పరిషద్,, విశ్వ హిందూ పరిషద్, నాయకులు, కార్యకర్తలుఘనంగా స్వాగతం పలికన వారిలో ఉన్నారు. యిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన వారిలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు , బీజేపీ నేతలు ఎన్ ఈశ్వరరావు. సాగి విశ్వనాథ్ రాజు, విశాఖ అధ్యక్షులు పరశు రామరాజు, సురేంద్ర, డి ఎస్ వర్మ లు పాల్గొన్నారు.

## తైక్వాండాలో సత్తా చాటిన విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూలై 3, మేజర్ న్యూస్ :** పార్వతిపురం మన్యం జిల్లా నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని సత్తా చాటిన విద్యార్థులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతపురం జిల్లా, తాడిపత్రిలో జరిగిన రాష్ట్రస్తాయి పోటీలో బంగారు పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్ తరుపున ఉత్తరఖండ్ రాష్ట్రం హరిద్వార్ లో జూన్ 23 నుండి 25 వరకు జరిగిన జాతీయ స్థాయి తైక్వోండో పాటిలలో అండర్ 25 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన షణ్ముఖ్ సిద్ధార్థ నాయుడు, అండర్ 48 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన బుగత హర్షవర్ధన్, మహిళలల విభాగంలో అండర్ 32 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన ఇజ్జాడ వైష్ణవి దేవిలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్వతిపురం మన్యం జిల్లాకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన విద్యార్థులు, జిల్లాలోని మిగిలిన యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు అవసరమైన సాయమందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు వితరణ



**గుమ్మలక్ష్మీపురం, జులై 3 (మేజర్ న్యూస్):** జియ్యమ్మ వలస శ్రీ సత్యసాయి సేవా సమితి వారి సౌజన్యంతో గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ క్రయాన్లను గురువారం పంపిణీ చేశారు. 3000/- విలువైన పుస్తకాలను విద్యార్థులకు విరాళంగా అందించడం చాలా సంతోషంగా ఉందని గుమ్మలక్ష్మీపురం మండలం, దాదుపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు శ్రీ సత్య సాయి సేవ సమితికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు.

## తల్లి దండ్రులు లేని పిల్లలకు దుప్పట్లు పంపిణీ




**సీతంపేట జూలై 3 మేజర్ న్యూస్:** శ్రీ మహా అవతార అనిమిష భగవాన్ 117 వ జయంతి సందర్భంగా సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో హద్దుబంగి బాలికల ఆశ్రమ పాఠశాల మరియు సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని 90 మంది గిరిజన విద్యార్థుల కు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి ట్రస్టు అధ్యక్షుడు ఎస్ పి పెంటయ్య, హద్దుబంగి హెచ్ ఎం ఉమావాణి ,సీతంపేట పాఠశాల వా ర్డెన్ గాసయ్య ,నవీన్, రాజారావు ప్రసాదరావు, రామ్మోహన్ రావు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## పాడి రైతులకి ప్రభుత్వం ప్రోత్సహం



**గుమ్మలక్ష్మీపురం, జులై 3 (మేజర్ న్యూస్):** పాడి రైతులను ప్రోత్సహిస్తు ప్రభుత్వం రాయతీ పై పశు దాణా అందిస్తుందని గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బోత్తడ గౌరీశంకర్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురం సచివాలయం పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రం వద్దు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశు దాణా బస్తాలను రైతులకు అందించారు. ప్రభుత్వం అందించిన ఈ దాణాతో పాల ఉత్పత్తి పెరుగుతుంది అన్నారు. ఈ మేరకు రైతులు ఈ పశుధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం, గోరడ పశు వైద్యధికారి పి.లక్ష్మణ రావు మాట్లాడుతూ, మండలానికి 50 శాతం రాయతీ పై 4000 కేజీల పశు దాణా సిద్ధంగా ఉందని, రైతులు దాణాను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పశు సంవర్ధక శాఖ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన ఎంపీడీవో




**సీతానగరం జూలై 3 మేజర్ న్యూస్:** మండలంలోని చెల్లమ్ నాయుడు వలస గ్రామపంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ ఎంపీడీవో ఎంఎస్ఎల్ఎన్ ప్రసాద్ గురువారం నాడు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్ట బుట్ట ద్వారా సప్త సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయాలన్నారు అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చసి ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నరు మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా తల్లి జాగ్రత్త తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి కేకే కుమార్ వర్మ పంచాయతీ కార్యదర్శి పీటర్. గ్రామ పెద్ద పారినాయుడు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి గిరిజన సమస్యలు తెలుసుకున్న మంత్రి సంధ్యారాణి



**మక్కువ, జూలై 3, (మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండలంలో గురువారము నాడు మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో , రాష్ట్ర గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇంటికి తిరిగి దేశం – సుపరిపాలనకు తొలి అడుగు 4.1 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుగ్గేరు , మార్కొండ పుట్టి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలుగుదేశం పార్టీ సంకల్పాలను, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్వయంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు ఈ సందర్భంగా మంత్రి స్పష్టంగా తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు మంత్రి సంధ్యారాణి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాలు విచ్చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అక్కడ ప్రజలు ఘనంగా స్వాగతం ఫలితాలు. అక్కడి మహిళలతో, వృద్ధులతో, యువతతో మమేకమైన ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జులై 3 (మేజర్ న్యూస్):** కురుపాం మండలం, బొడ్డమానుగూడ గ్రామంలో ఇటీవల కాలంలో ఇటుకలు తయారీ కోసం చేసిన గొయ్యిలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన బిడ్డిక సునంద, మండంగి జెస్సిక కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ మరియు కురుఎం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం వారి స్వగృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కే.వి. కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, తెదేపా నాయకులు విప్లవ కుమార్, రంజిత్ కుమార్ నా యకో, సుబ్బలక్ష్మి, శ్రీను, మంజువాణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ప్రైవేట్ పాఠశాలలు బంద్

**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** ప్రైవేటు పాఠశాలలపై కూటమి ప్రభుత్వం వేధింపులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అండ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల కేంద్రంలోని శ్రీసాయి నికేతన్ హైస్కూ ల్ తోపాటు పలు ప్రైవేటు పాఠశాల లను గురువారం మూసివేశారు. విద్యా శాఖలోని కొంతమంది అధి కారులు ఇష్టారీతిగా వ్యవహరించి ప్రైవేటు పాఠశాలల యాజ మాన్యాలపై వ్యవహరించి యాజ మాన్యాలను ఇబ్బందులకు గురి చేస్తుండడంతో బంద్ చేపట్టారు. ప్రైవేట్ పాఠశాలలపై త్రిమన్ కమిటీ తనిఖీలు చేసి అవస్థలకు గురి చేస్తున్నారన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బంద్ చేపట్టారు. ప్రైవేటు పాఠశాలలపై కూటమి ప్రభుత్వం వేధింపులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అండ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్




ఇచ్చిన పిలుపు మేరకు పాఠశాలను గురువారం మూసి వేయడం జరిగిందని గరుగుబిల్లి శ్రీసాయి నికేతన్ హై స్కూల్ యాజమాన్యం ప్రతినిధులు పెద్దింటి శ్రీధర్ ,చిగురువలస లీలా ప్రసాద్, పక్కి సదాశివరావు, పెద్దిరెడ్డి శ్రీనివాసరావునాయుడు,తదితరు లు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## స్వర్ణాంధ్ర 2047 లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా ఇంచార్జ్ మంత్రి అనిత





**విజయనగరం కలెక్టరేట్, జూలై 03, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం విజన్ ప్రణాళిక రూపొందించిందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రణాళిక , పి.4 కార్యక్రమాల పై మంత్రులు వంగల పూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి వచ్చే ఐదేళ్లకు ఒక ప్రణాళిక, 2047 నాటికి మరో ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. 3 సెక్టార్లు, 5 సబ్ సెక్టార్ల లో అభివృద్ధి చేయాలనీ లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న ఐదేళ్లలో వ్యవసాయం లో రెట్టింపు అభివృద్ధి ని సాధించాలనే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ఇందుకోసం వ్యవసాయ, అనుబంధ రంగాలలో సాగులో లేకుండా ఉన్న భూములను గుర్తించి , ప్రత్యామ్నాయ పంటలు, అంతర పంటలు వేసి సాగు ను పెంచి, దిగుబడిని కూడా పెంచి, మార్కెటింగ్ కు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అందుకోసం వ్యవసాయ, అనుబంధ శాఖలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమగ్ర ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. జిల్లాకు వ్యవసాయాధారిత పరిశ్రమలు వచ్చేలా క్షేత్ర స్థాయి లో ప్లానింగ్ ఉండాలని , ప్రణాళికలను కార్యాచరణలోకి తేవడం ముఖ్యమని మంత్రి తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఈ , సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు ఎక్కువగా అవకాశం ఉందని, అందులో వాణిజ్య పంటలకు ఎక్కువ గిరాకీ ఉంటుందని , ఈ పంటల పై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందిస్తోందని , దీని పై విస్తృత ప్రచారం జరగాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం క్లస్టర్ మాపింగ్ క్రింద సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో మ్యాంగో క్లస్టర్ మాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. సర్వీస్ సెక్టార్ క్రింద పర్యాటక రంగం లో సన్ రే రిసార్ట్స్ 150 కోట్ల తో , ఎయిర్ పోర్ట్ నందు జి.ఎం.ఆర్ వారు 150 కోట్లతో అదాని గ్రూప్ 100 కొట్లతో హొటళ్ళ ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. అలాగే ఎకో టూరిజం క్రింద తాటిపూడి జలాశయం ను అభివృద్ధి చేయడానికి 23 కోట్ల తో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ జిల్లా పర్యాటక కేంద్రాలను వెబ్సైటు లో పెట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ తెలిపారు. పి.4 లో భాగంగా తానూ ఒక కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనిత వెల్లడించారు. పి.4 అంటే ఆర్థిక అంశాలే కాదని, విద్య తదితర ఆర్థికేతర అంశాలలో కూడా సహాయ పడవచ్చునని తెలిపారు. జిల్లాలో 6700 బంగారు కుటుంబాలు ఉన్నాయని, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ఒక కుండా అధికారులంతా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో పైప్ లైన్లు తనిఖీ చేయాలనీ, మురుగునీరు కులాయిల్లో కలవకుండా చూడాలని తెలిపారు. క్లోరినేషణ్ చేయాలనీ, వాటర్ ట్యాంక్ లు క్లీనింగ్ చేయాలనీ , వైద్య ఆరోగ్య శాఖ అవసరమగు మందులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అలాగే వసతి గృహాలలో పరిశు భ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఆహారం తాజా గా పెట్టాలని సంక్షేమ హాస్టల్స్ పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో ఎం.ఎల్.సి లు రఘు రాజు, గాదె శ్రీనివాసులు నాయుడు, శాసన సభ్యులు అదితి విజయలక్ష్మి గజపతి రాజు, లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, జే.సి సేతు మాధవన్, ఎస్.పి వకుల్ జిందాల్ , సి.పి.ఓ బాలాజీ, జిల్లా అధికారులు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ యశస్వి తదితరులు పాల్గొన్నారు.




## బొబ్బిలి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరుకు మంత్రి లోకేశ్ హామీ



**బొబ్బిలి, జూలై 03, మేజర్ న్యూస్:** బొబ్బిలి ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి పనులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అంగీకారం తెలిపినట్టు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన అమరావతి లో మంత్రి లోకేశ్ ను కలిసి రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా బొబ్బిలిలో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ, రూ4.30 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు గాను ప్రతిపాదన ను లోకేశ్ బాబు కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, పాఠశాల అభివృద్ధి కోసం తప్పకుండా ప్రభుత్వం తరపున తమ పూర్తి సహకారం అందిస్తామని, త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

## 4, 5 తేదీల్లో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు





**విజయనగరం టౌన్, జూలై 03 , మేజర్ న్యూస్:** నేడు స్థానిక ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 4, 5 తేదీల్లో పలు సమస్యల మీద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి. భానుమూర్తి తెలియజేశారు. ఆర్టీసీ ఉద్యోగులందరికీ గత ఆరేళ్లుగా పెండుంగులో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి, ఆర్టీసీలో ఖాళీ ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలి. అదేవిధంగా మహిళ ఉచిత ప్రయాణంతో ఆర్టీసీగా అనేక ఇబ్బందులు తలెత్తునున్నాయి, మహిళలకు ఉచిత ప్రయాణం స్కీం సక్సెస్ కావాలంటే వెంటనే కాలం చెల్లిని బస్సులు స్థానంలో కొత్త బస్సులు ప్రవేశపెట్టాలన్నారు. జనవరి 1వ తేదీ 2020 నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా చేరడం జరిగింది అన్నారు నాటి నుంచి 2025 జూన్ రెండు వరకు రిటైర్డ్ అయిన ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు ఎటువంటి బెనిఫిట్స్ గాని సరెండర్ లీవ్స్ గాని గ్రాడ్యుటి గాని ప్రావిడెంట్ ఫండ్ గాని అందలేదన్నారు ప్రభుత్వం నుంచి రావలసిన బెనిఫిట్స్ రాకపోవడంతో వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు వాటన్నిటిని వెంటనే ప్రభుత్వం విడుదల చేసి ఆర్టీసీ కార్మికుల కష్టాలను తీర్చాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ఆర్టీసి ఔట్ సోర్శింగు ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలి. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి. రవికుమార్. డిపో అధ్యక్షులు ఎన్ స్వామి, డిపో కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి సిహెచ్ పి పట్నాయక్, జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షులు ఏ. అశోక్ , యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ముగడలో బీజామృతంతో వరి విత్తన శుద్ధి కార్యక్రమం



**బాడంగి, జూలై 3, మేజర్ న్యూస్:** మండలంలోని ముగడ గ్రామంలో ఎం ఏ ఓ జి సూర్య ప్రకాష్ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం రైతుల సామూహిక భాగస్వామ్యంతో వరి విత్తన శుద్ధి కార్యక్రమం ను విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారంతా కలిసి బీజామృతాన్ని ఉపయోగించి విత్తనాలను శుద్ధి చేశారు. ఈ ప్రక్రియ వలన విత్తనంలో ఉండే తెగుళ్ళు, అలాగే భూమి నుండి వచ్చే వ్యాధులను సమర్థంగా నివారించవచ్చు. ఫలితంగా విత్తనానికి రోగనిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యకరమైన మొలకల వృద్ధి సాధ్యమవుతుందని ఎల్వన్వై ఈశ్వరరావు రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఐసీఆర్పీ ఎం.పూర్ణ, లీడ్ ఫార్ములా ప్రతినిధి ఎం.ధనలక్ష్మి మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి: ఎంపిడిఓ



**బొబ్బిలి, జూలై 03, మేజర్ న్యూస్:** వర్షాకాలం దృష్టి లో పెట్టుకొని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా సచివా లయం ఉద్యోగులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ తో పాటు ఆర్డబ్ల్యూఎస్ డిఈ , డిప్యూటీ ఎంపీడీవో గూగుల్ మీట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అందరు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామాల్లో వాటర్ క్లోరినేషన్,వాటర్ టెస్టింగ్, బోర్ చుట్టూ క్లీన్ మరియు వాటర్ నిల్వ లేకుండా చూడాలని చెప్పారు. సీజనల్ టెస్టింగ్ వాటిపై తెలియ పరచడం అయినది. అదేవిధంగా అందరు పంచాయతి కార్యదర్శులు ప్రతిరోజు ఉదయం గార్బేజ్ కలెక్షన్ కార్యక్రమం చేస్తూ ఉండాలని తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న బుడా చైర్మన్ తెంటు



**బాడంగి, జూలై 3, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుడా చైర్మన్ తెంటు లక్ష్మనాయుడు గురువారం మండ లంలోని రామచంద్ర పురం, ముగడ గ్రామాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల హామీలలో ఎక్కువ భాగాన్ని అమలు చేసి ప్రజలకు నమ్మకాన్ని కలిగించిందని పేర్కొన్నారు. నవ్యాంధ్ర నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తుంటే, ప్రతిపక్ష వైకాపా నిరాధార ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు రామచంద్రపురం గ్రామంలోపాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి మరియు సంక్షేమ రంగాల్లో కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందని అన్నారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో వారి తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, బూత్ ఇంచార్జులు, క్లస్టర్ ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- జొన్నవలసలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం**




**ఆమదాలవలస, జూలై 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం జొన్నవలస గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంక్షేమంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని అమర్నాథ్, మాజీ సర్పంచ్ ముకళ్ళ రామకృష్ణ, యడ్ల బాలకృష్ణ, యడ్ల శ్రీనివాసరావు, వండాన ఉదయ్ కుమార్, కూన రమేష్, హనుమంతు బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి, చంద్రబాబు ధ్యేయం

**: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో 17వ వార్డులో గాంధీనగర్ 3,4 వీధులు, విలేకర్ కాలనీ, కోవెల వీధుల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరిస్తూ వాటితో పాటు ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారి యంత్రంగాన్ని సమయంతో పని చేయించాలని లక్ష్యంతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నేటికీ అర్హత ఉండి పథకాలు రానివారు దరఖాస్తు చేసుకుంటే తప్పనిసరిగా అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , నియోజవర్గ అబ్జర్వర్ కోయిలాడ వెంకటేష్,నరసన్నపేట మండల, పట్టణం ముఖ్య నాయకులు రోణంకి కృష్ణం నాయుడు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, పాగోటి ఉమామహేశ్వరి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిమాను సంబరాలు విజయవంతం

**ఎస్పీ కలెక్టర్లను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నిర్వాహక బృందం**



**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** పాత శ్రీకాకుళం సిరిమాను కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్, జిల్లా ఎస్పీని కలిశారు. సిరిమాను ఉత్సవాలను ఎంతో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించిన కమిటీ సభ్యులు ముఖ్య శాఖల సమన్వయంతో సంబరాలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సిరిమాను సంబరాలు సజావుగా ముగిశాయన్నారని అన్నారు. కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. తరువాత ఎస్పీని కలిసి పోలీసులు ఇచ్చిన సూచనల మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల భద్రతకు పెద్దగా ఇబ్బంది లేకుండా ఉత్సవాలు నిర్వహించగలిగామని కమిటీ సభ్యులు వివరించారు. ఎస్పీ కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చినా పోలీసుల సహకారంతో సిరిమాను ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. కలెక్టర్, ఎస్పీని కలిసిన వారిలో కమిటీ అధ్యక్షుడు డిపి దేవ్, ముఖ్య సలహాదారు రామలింగేశ్వర స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క శంకర రావు, కార్యదర్శి మావూరు శేఖర్, కల్లేపల్లి సోంబాబు, కర్రి రంగాజీ దేవ్, అదపాక రాంబాబు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం..




**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** పార్టీ అధ్యక్షుల వై. యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ గురువారం శ్రీకాకుళం అరసవల్లి రోడ్లో గల సన్ రైజ్ హొటల్ నందు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ అధ్యక్షతన జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ మంత్రి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ , పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు , పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు , పార్లమెంట్ సమన్వయకర్త తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ నర్తు రామారావు , మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్ , టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్, ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం అలాగే జిల్లా పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు సత్వరమే పంపిణీ చేయాలి

- **విత్తనాలు సమస్య రాకుండా చూడాలి**
- **ఎరువులు సిద్ధం చేసుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశం**



**శ్రీకాకుళం, జూన్ 3, మేజర్‌న్యూస్:** రైతులకు విత్తనాలు సత్వరమే పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. రైతులకు విత్తనాల సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ఆయన గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వరి విత్తనాలు పంపిణీ గూర్చి కలెక్టర్ వ్యవసాయ శాఖ జెడిని అడుగగా ఖరీఫ్ లో ముఖ్య పంటైన వరి 33,622 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి తెలిపారు. పచ్చి రొట్ట విత్తనాలు 1520 క్వింటాళ్ల పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 1000 పచ్చిరొట్ట విత్తన కిట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. యూరియా, డిఎపి, తదితర ఎరువులు ఖరీఫ్ సీజన్ నిమిత్తం 69.05 మెట్రిక్ టన్నులు కావలసిన అవసరం ఉందని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడమైనదన్నారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా, డిఎపి, వంటి ఎరువులు 13,495 మెట్రిక్ టన్నులు రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతులు అవసరాల నిమిత్తం ఎరువులు అందుబాటులో ఉంచడమైనదన్నారు. మండలాల నుండి అవసరమైన ఎరువుల అవసరాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించగా మండలాల నుండి 2500 మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని ప్రతిపాదనలు వచ్చినట్టు చెప్పారు. జిల్లాకు 38 రైతు డ్రోన్‌ల ఎఫ్ఎంబిలు (%ఖీవీదీం%) గ్రౌండింగ్ లక్ష్యంగా పెట్టుకోగా, వీటిలో 31 సిహెచ్‌సి (%జుఎజ%) గ్రూపులకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేయబడ్డాయని వివరించారు. ప్రస్తుతానికి, 10 సిహెచ్‌సి గ్రూపులు తమ 50% వాటాను జమ చేసినట్లు జెడి వివరించారు. 3 సిహెచ్‌సి గ్రూపులకు డ్రోన్‌లు సరఫరా చేయబడ్డాయని, ప్రతి డ్రోన్ గ్రూప్‌నకు 80% సబ్సిడీ వర్తిస్తుందని వెల్లడించారు. జిల్లాలో డ్రోన్లు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది ఎన్ని మండలాల్లో డ్రోన్లు ను వియోగించారో ఆ వివరాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా డేటా అందించాలన్నారు. 2.09 కోట్ల రాయితీ పై యాంత్రీకరణ పరికరాలు రైతులకు పంపిణీ చేయడమైనదన్నారు. పొలం పిలుస్తోంది ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. శ్రీకాకుళం, గార మండలాల్లో ఏరియా యాక్షన్ ప్లాన్ గత యేడాది వివరాలను రైతులను అడిగి తీసుకోవాలన్నారు. సజ్జలు, మొన్నజొన్న, రాగి, అపరాలు, వేరుశనగ, నువ్వులు, పత్తి, గోగునార, చెరకు రైతులకు పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి కలెక్టర్ కు వివరించారు. వ్యవసాయ రంగంలో జిడిపి వృద్ధి, క్రాప్ ఇన్సూరెన్స్, తదితర వాటిపై చర్చించారు. లిఎపిఎంఐపిఉప సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎపిఎంఐపి పంటల వివరాలను కలెక్టర్ కు తెలియజేయగా మండలాల వారీగా పంటల వారీగ ఎంత మంది రైతులను గుర్తించారో ఆ వివరాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎపిఎంఐపి, ఉద్యానవన శాఖకు సంబంధించి గత యేడాది పంటలు, ప్రస్తుతం యాక్షన్ ప్లాన్ మండలాల వారీగా వివరాలు అందించాలన్నారు. స్వయంగా వెళ్లి పరిశీలించాలని, వారం రోజుల్లో వివరాలు అందించాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖజెడి కె. రాజగోపాల్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ ప్రస్తుతం జరుగుతుందని చెప్పగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డీ వార్మింగ్ జరుగుతోందని ఉచితంగానే వ్యాక్సినేషన్ వేస్తున్నట్లు వివరించారు. గోకులాలు 82 శాతం పూర్తి చేయడం జరిగిందని జెడి చెప్పగా, మిగిలిన గోకులాలు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 15,584 మంది మత్స్యకారులకు ప్రభుత్వం అందించినట్లు మత్స్య శాఖ ఉప సంచాలకులు సత్యనారాయణ వివరించారు. శ్రీకాకుళం మండలం పెద్దగనగళ్లవానిపేట గ్రామం, కవిటి మండలం ఇద్దువానిపాలెం, వజ్రపుకొత్తూరు మండలం దేవునల్తాడ గ్రామాల్లో వాతావరణాన్ని తట్టుకోగలిగే తీర ప్రాంత మత్స్యకార గ్రామాలను గుర్తించి అక్కడ భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. కస్టర్డ్ వారీగా 2987 చెరువులను ట్యాగ్ చేయడమైనదని, డిడి వివరించారు. 5 మండలాల్లో నాన్ ఆక్వా కల్చర్ జోన్ ఏరియా 230.8215 ఎకరాలు ఉండగా దానిని ఆక్వాకల్చర్ జోన్ గా కన్వర్షన్ చేయడమైనదన్నారు.

# బెట్టింగ్ మాఫియా పై పోలీసుల ఉక్కు పాదం..!

- బెట్టింగ్ నిర్వాహకులపై పూర్తిస్థాయిలో నిఘా
- వివిధ ప్రాంతాలకు చెందిన 13 మంది అరెస్టు
- వారిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- సీపీ ఆదేశాలతో పూర్తిస్థాయిలో రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)





వస్తే వస్తుంది.. పోతే పోతుందనే ధైర్యం. ఈసారి ఎలాగైనా రావాలనే పంతం. ఆ రెండు మిస్సయ్యాక చివరకు మిగిలేది అంతం. ఆటలో ఎవరు ఓడి ఎవరు గెలిచినా బలైపోయేది ఆశాజీవులే. ఆత్మహత్యలు, హత్యలు చివరకు కుటుంబాలకు కుటుంబాలే కూలిపోతున్నాయి. ఇటీవల రాష్ట్రంలో బెట్టింగ్ మాఫియా హడావుడి ఎక్కువయింది. విశాఖలో కూడా చాలామంది బెట్టింగ్ మాఫియా వల్ల నష్టపోయిన వారు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు విశాఖ పోలీసులు బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపేందుకు సన్నద్ధం అయ్యారు. మాయ మాటలు చెప్పి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, డబ్బుల ఆశ చూపించి, వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత ఖాళీ చేసే బెట్టింగ్ వెబ్ సైట్ లు ఎక్కువగా పుట్టుకొస్తున్నాయి. బెట్టింగ్ యాప్ లా వల్ల చాలామంది బాధితులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సైబర్ క్రైమ్ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారికీ మ్యుల్ బ్యాంకు అకౌంట్స్ సప్లై చేస్తున్న కసింకోటకు చెందిన ఒక వ్యక్తిని పత్యేక మైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో చాకచక్యంగా వ్యవహరించి ఇదివరకే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ముద్దాయి దగ్గర నుంచి రాబట్టిన సమాచారం మేరకు ఆ ముద్దాయి మ్యుల్ బ్యాంక్ ఖాతాలను డబ్బులు అవసరం ఉన్న కొంతమంది అమాయకులను వలవేసి వారి వద్ద ఖాతాలు సేకరించి ఆ బ్యాంకు ఖాతాలును బెంగళూరు వెళ్లే ట్రావెల్ బస్సుల ద్వారా లేదా కొరియర్ ద్వారా గాని వాటిని ప్రధాన ముద్దాయి కి పంపిస్తూ ఉంటాడు. ఆ ప్రధాన ముద్దాయి తన దగ్గర పనిచేసే వాళ్ల ద్వారా ఆ ఎకౌంట్లో అన్ని కలెక్ట్ చేసుకుని వాటిని బెట్టింగ్ కోసం ఉపయోగిస్తూ ఉంటాడు. దానిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి ఆదునిక సాంకేతిక సహాయంతో ఈ యొక్క బెట్టింగ్ కార్యకలాపాలు బెంగళూరులో నిర్వహిస్తునారని తెలుసుకొని విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు బిలేకహళ్లి, బెంగళూరులో ఉన్నఒక డెన్ ను గుర్తించి దానిపై దాడి చేసి అక్కడున్న 13 మంది ముద్దాయిలను అదుపులో తీసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. వీరిలో ఒకరు మధ్యప్రదేశ్ కు చెందినవారు, చత్తిష్ ఘర్ కు చెందిన 8 మంది, ఝూర్ఖండ్ కు చెందిన ఇద్దరు, బీహార్ రాష్ట్రాలకు చెందిన మరో ఇద్దరు ఉన్నారు. వీరి నుంచి 57 మొబైల్ ఫోన్లు, 137 బ్యాంక్ బుక్స్, 11 ల్యాప్ టాప్ లు, 132 ఏటీఎం కార్డులు, 4 సీసీ కెమెరాలు, 2 రూటర్స్, ఒక కౌంటింగ్ మిషన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీళ్ళు వివిధ రాష్ట్రాలకు చెందినవారు. వీళ్ళందరూ ఆన్లైన్ ద్వారా పరిచయం ఏర్పాటు చేసుకొని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఒక దగ్గర కూడుకొని ఆన్లైన్ ద్వారా వివిధ రాష్ట్రాల్లో ఉన్న వాళ్లతో పరిచయం పెంచుకొని వాళ్ళ ద్వారా మ్యుల్ బ్యాంక్ అకౌంట్లను కొరియర్ ద్వారా సేకరించి వాటిని ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలకు ఉపయోగిస్తూ అమాయకులైన వారిని బెట్టింగ్ ఊభిలోకి లాగి అప్పులపాలు చేయిస్తూ వారి వద్ద నుంచి డబ్బులు దండుకోవడం జరుగుతుంది. ఈ ముద్దాయిలు కొన్ని టీమ్స్ గా ఉండి ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఒక టీమ్ రెడ్డి అన్న 462, ఇంకో టీం,బెట్భా బుక్ 52 అనే బెట్టింగ్ వెబ్సైట్స్ నడుపుతున్నారు. ప్రతి టీం లో షిఫ్ట్ కు ఇద్దరు చొప్పున 24 గం పని చేస్తారు. ఈ బెట్టింగ్ నడపడానికి ప్రధాన ముద్దాయి అందరికీ వన్ వీక్ ఆన్లైన్ ట్రైనింగ్ ఇస్తాడు. ఈ బెట్టింగ్ నడపడానికి బ్యాంక్ అకౌంట్స్, సిమ్ కార్డ్స్ అన్ని ప్రధాన ముద్దాయి కొరియర్ ద్వారా పంపుతాడు. ఆ యొక్క బ్యాంక్ అకౌంట్స్ వారి వద్ద గల మొబైల్స్ లో లాగిన్ అయ్యి ఈ అకౌంట్స్ వెబ్సైట్స్ కు యాడ్ చేసి. పంటర్స్ పై బెట్టింగ్ వెబ్సైట్స్ క్లిక్ చేసినపుడు వారి యొక్క వాట్సాప్ కు ఈ యొక్క బెట్టింగ్ వెబ్సైట్స్ లో అన్ని బెట్టింగ్ గేమ్స్ వివరాలు, బ్యాంకు అకౌంట్ నెంబర్, యూపీఐ ఐడి లు ఆటోమేటిక్ గా పంపబడతాయి. పంటర్స్ ఆ అకౌంట్లో బెట్టింగ్ అమౌంట్ వేస్తారు. వీళ్ళు వారికి యూజర్ నేమ్ పాస్వర్డ్ క్రియేట్ చేసి వారి యొక్క యూజర్ ఐడికి వారు డిపాజిట్ చేసినటువంటి అమౌంట్ ను యాడ్ చేస్తారు. ఆ అమౌంట్ తో పంటర్స్ క్యాసినో, క్రికెట్ బెట్టింగ్ మొదలగు అనేక రకాల బెట్టింగ్ గేమ్స్ ఆడుతారు. పంటర్స్ గెలిచినట్లైతే బెట్టింగ్ అమౌంట్ విత్డ్రా కు రిక్వెస్ట్ పెడతారు. వాటికీ డిపోజిట్ చేస్తారు, లేకపోతే విత్ డ్రా ఉండదు. అలాగే రోజు వారి వచ్చిన ప్రాఫిట్ ను ప్రతిరోజూ ఉదయం వాట్సప్ గ్రూప్ లో ప్రధాన ముద్దాయి అకౌంట్ వివరాలు పెట్టి ఆ అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయమంటాడు.

### బెట్టింగ్ యాప్ లతో వందల కోట్ల వ్యాపారం ?..

బెట్టింగ్ యాప్‌ల పేరుతో గంటకు వందల కోట్ల వ్యాపారం జరుగుతున్నట్లు తెలుస్తోంది.అలాగే రోజుకు పదుల సంఖ్యలో బాధితులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు సమాచారం. పట్నమే కాదు ప్రతి పల్లెకూ విస్తరించిందీ బెట్టింగ్ మార్కెట్. కోట్లాది మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్‌పైనే పెడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కంపెనీలది ప్రపంచమంతా పాకేసిన ఒక మాఫియా.మొదట అన్ని ఆన్‌లైన్ కంపెనీల్లాగే ఒక డొమైన్‌ను కొంటారు. వెబ్‌సైట్‌ను, యాప్‌ను డెవలప్ చేయించడానికి బాగానే పెట్టుబడి పెడతారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా అవసరమైతే విదేశాల్లోని మాంచి డెవలపర్స్‌ను పట్టుకుని గేమ్ డిజైనింగ్ నుంచి పేమెంట్ గేట్‌వే దాకా అన్ని వసతుల్ని యాప్‌లో చక్కగా తయారుచేయిస్తారు. ఆ తర్వాత మార్కెటింగ్ వ్యవస్థతో జనాల్లోకి తీసుకెళ్తారు. అందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయర్లకు అడిగిన దానికంటే ఎక్కువే చెల్లించి యాప్స్‌ను ప్రమోట్ చేస్తారు. అలాగే యూజర్లతో టచ్‌లో ఉండేందుకు 24 గంటలూ పనిచేసే కాల్‌సెంటర్లు కూడా నడుపుతారు. ఇలా అత్యంత గోప్యంగా సాగే చీకటి సామ్రాజ్యంలా ఉంటుంది బెట్టింగ్ యాప్స్ బాగోతం.

### కీలక పాత్ర పోషిస్తున్న డ్రాగన్ కంట్రీ..

ఇక ఇప్పటికే చాలా దేశాల్లో బెట్టింగ్ యాప్స్‌పై నిషేధం ఉంది. కొన్ని దేశాలు మాత్రం బెట్టింగ్ యాప్స్‌కి స్వర్గధామాలుగా చెలామణీ అవుతున్నాయి. ఇందులో చైనా కూడా ఒకటి. ఇండియాలో నేరుగా బెట్టింగ్ యాప్స్ నడిపించకపోయినా, ఆర్థిక మద్దతు, టెక్నాలజీ సపోర్ట్, డిజిటల్ మార్కెటింగ్ ద్వారా జూద వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తోంది డ్రాగన్ కంట్రీ. వ్యాపారాలమీద, పెట్టుబడుల మీద విపరీతంగా పన్ను మినహాయింపులిచ్చే సైరస్, మాల్టా లాంటి దేశాలు గ్యాంబ్లింగ్ కంపెనీలకు కేరాఫ్ లాంటివి. అందుకే అధికపక్షం బెట్టింగ్ యాప్స్ అక్కడి నుంచే ఆపరేట్ అవుతున్నాయన్న రిపోర్ట్‌లూ ఉన్నాయి.

### పోలీసులకు బిగ్ టాస్క్..

విస్తరించి ఉన్న ఈ బెట్టింగ్ మాఫియాను కట్టడి చేయడం పోలీసులకు బిగ్ టాస్క్ అనే చెప్పాలి. నిర్వహకులను పట్టుకోవడం కోసం,ఊసరవెల్లిలా రంగులు మార్చే యాప్‌లను నియంత్రించేందుకు టెక్కీలను సైతం రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తుంది. బెట్టింగ్ యాప్‌లపై ప్రజల్లోనూ అవగాహన పెంచేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. విశాఖ సిపి మాత్రం పూర్తిస్థాయిలో నిఘా పెట్టారు. వారిపై ఉక్కు పాదం మోపెందుకు సన్నద్ధమయ్యారు.

## కేకే లైన్ కకావికలం...!

- మూడు రోజులుగా యుద్ధప్రాతిపదికన జరుగుతున్న పనులు
- అయినా పట్టాలెక్కని రైళ్లు
- వర్షం పడితే ఆ మార్గంలో అంతే



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** దేశంలోనే అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే కేకే లైన్‌లో గత మూడు రోజులుగా రైలు కూత వినిపించలేదు. ఎడ తెరపిలేని వర్షాల ధాటికి కేకే లైన్ కకావికలమైంది. వాల్తేరు రైల్వే డివిజన్‌లోని కోరాపుట్ – కిరండూల్ రైల్వే మార్గంలో గత కొద్ది రోజులుగా ఎడ తెరపి లేకుండా విస్తారంగా వానలు పడుతున్నాయి. ఆ మార్గంలో మల్లిగూడ–జరాటి స్టేషన్ల మధ్య ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడి ఎక్కడికక్కడే రైళ్ళను నిలిపివేశాయి. వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా, రాయగడ డీఆర్ఎం అమితాబ్ సింఘాల్‌తో పాటు వందలాది మంది కార్మికులు నిరంతరం పని చేస్తున్నా రైళ్ల రాకపోకలను పునరుద్ధరించలేకపోయారు. మొత్తం 13 హెవీ–డ్యూటీ ఎక్స్‌కవేటర్లు, 300 మందికి పైగా వ్యక్తులు బురద రాళ్లతో సహా శిథిలాలను తొలగించడానికి 24 గంటలూ పనిచేస్తున్నారు. గురువారం ఉదయం నాటికి సగం శిథిలాలను తొలగించారు. ఈ కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేశారు. శుక్రవారం కూడా జగదల్ పూర్ నుంచి రూర్కెలా వెళ్లే 18108 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్, జగదల్‌పూర్ నుంచి భువనేశ్వర్ వెళ్లే హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు. విశాఖ నుంచి కిరండూల్ వెళ్లే 58501 ప్యాసింజర్ అరకులో రద్దు చేస్తారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో 58502 ప్యాసింజర్‌గా విశాఖకు ప్రయాణమవుతుంది. అంటే అరుకు నుంచి కిరండూల్ మధ్య రైళ్ల రాకపోకలు పూర్తిగా స్థంభించిపోయాయి.

## సుపరిపాలన తొలి అడుగులో తెదేపా నేతలు



**ఆరిలోవ, జూలై 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13 వ వార్డు లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జ్, కార్యకర్తలుతో కలసి 13 బూత్ పాండురంగాపురం, 17వ బూతు వెర్ని దుర్గా నగర్ లోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం పాలన ఏడాది గడిచిన సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కోసం వివరించి, వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకొని, ఇచ్చిన మాట ప్రకారం రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి,మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, బిసి సెల్ అధ్యక్షులు వడిసెల శ్రీను, న ల్లని వరలక్ష్మి, నీలి అప్పలరాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ ఫ్లాగ్‌కు డోకా లేదు: మంత్రి దుర్గేష్



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** రుషికొండ బీచ్ బ్లూ ఫ్లాగ్ స్థాయి ప్రమాణాలను కొనసాగించడంతో పాటు మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. గురువారం రుషికొండ బీచ్ లో సౌకర్యాలను పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో రుషికొండ బీచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి కొట్టుకు వస్తున్న చెత్తను ఏ రోజుకా రోజు శుభ్రం చేస్తున్నామని, పాడైపోయిన కంటైనర్.. షెడ్లు.. కొత్తవాటితో మార్పు చేస్తామన్నారు. శుభ్రత, సుందరీకరణ, సౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. బీచ్ పర్యాటకానికి ప్రపంచ వ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ ఉందని.. 975 కిలోమీటర్ల పొడవున్న ఆంధ్రప్రదేశ్ తీరంలో పర్యాటక ప్రాజెక్టులకు అవకాశముందని పేర్కొన్నారు. ఏడాది పొడవునా క్రూయిజ్ షిప్ నడిచే స్థాయికి విశాఖ పర్యాటకం పెరగాలని ఆకాంక్షించారు. ఈవీ డబుల్ డెక్కర్ బస్సును ఈనెలలోనే ప్రారంభించనున్నామని, దీని టూర్ లో రుషికొండ ప్యాలెస్ ను కూడా భాగం చేయాలనే ఆలోచన ఉందన్నారు. ఐటీ.. రియల్ ఎస్టేట్.. సహా టూరిజం అభివృద్ధికి విశాఖలో పెద్ద ఎత్తున అవకాశాలున్నాయని చెప్పారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎవరూ ఊహించినంత వేగంగా విశాఖ అభివృద్ధి జరుగుతుందన్నారు. అంతకుముందు రుషికొండ బీచ్ లో వసతులను మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. సాగర్ నగర్ దగ్గర డబుల్ డెక్కర్ బస్సు ఈవీ చార్జింగ్ పాయింట్ ను ప్రారంభించారు. బస్సులో సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, శాఖారి శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రీజనల్ డైరక్టర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్, జిల్లా టూరిజం ఆఫీసర్ మాధవి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, రాంబాబు, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూలై 3, మేజర్ న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి ప్రాజెక్టులుపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బీచ్ సమీపంలో ఉన్న స్మార్ట్ సిటీ కార్యాలయంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో విశాఖ నగరాభివృద్ధి దిశగా పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి దిశగా జీవీఎంసీ అన్ని జోన్లలో ఇప్పటికే ప్రతిపాదించిన రోడ్లు యాన్యుటి మోడల్ ప్రతిపాదనలపై, అభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. రోడ్లు, కాలువలు, కల్వర్టులు, కూడళ్ళ అభివృద్ధి, రోడ్డు సెంటర్ మీడియనులు , విద్యుత్ దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, డిసాలినేషన్ ప్లాంటు తదితర ఇంజనీరింగ్ పనుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. నగరంలో పలు పార్కులను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని, నగరంలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రుషికొండ వద్ద డ్రైనేజీ స్కీమ్ పనులు పై కార్యచరణ చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిస్తూ విశాఖ నగరాన్ని సుందరంగా, ఆకర్షణీయంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ ఇంజనీరింగ్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, అందరు పర్యవేక్షక ఇంజనీర్లు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్, ఏపీ యు ఐ ఎం ఎల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తికి గీతం ఘన నివాళి



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** గీతం విద్యా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త, పార్లమెంట్ మాజీ సభ్యుడు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి 87వ జయంతిని గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్ మూర్తి విగ్రహం మరియు స్మృతివనం వద్ద విశాఖ పార్లమెంట్ సభ్యుడు మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధర రావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ బి.గీతాంజలి, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఆంధ్రప్రదేశ్ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సంస్థ (ఏపి ఆయిల్ ఫెడ్) పర్సన్ ఇంచార్జి గండి బాబ్జీ, గీతం సలహదారు ప్రొఫెసర్ జి.సుర్యనారాయణ వివిధ కళాశాలల డైరక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.విఎస్.మూర్తి గీతం వంటి విద్యాసంస్థను ఉన్నత సరస్వతీ పీఠంగా తీర్చిదిద్దారని విశాఖ, హైదరాబాద్, బెంగళూరు గీతం ప్రాంగణాలలో ఉన్నత విద్య అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారని పేర్కొన్నారు, స్వర్గీయ డాక్టర్ మూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ సమస్యకు నెలరోజుల్లో పరిష్కారం

### పెద్దిపాలెం ప్రజలకు ఎమ్మెల్యే గంటా హామీ



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** పెద్దిపాలెం ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య నెల రోజుల్లో పరిష్కారమవుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దిపాలెంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. విద్యుత్ ఫీడర్ పై వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువ ఉన్నందున తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. గతంలో ఎమ్మెల్యే సూచన మేరకు సమస్య పరిష్కారానికి ఇప్పటికే చర్యలు చేపట్టామని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సమస్యను అధిగమించడానికి మొత్తం 700 విద్యుత్ స్తంభాలు వేయాల్సి ఉండగా, 350 వరకూ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన స్థంభాలు వేయడం నెల రోజుల్లో పూర్తవుతుందన్నారు. అలాగే మచ్చవానిపాలెం - పెద్దిపాలెం రోడ్డు కావాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, లేదా అనేది ఎమ్మెల్యే ఆరా తీశారు. అర్హతలున్నప్పటికీ సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పగా.. కొత్త పెన్షన్లు తదితర పథకాలకు ప్రభుత్వం ప్రకటించినప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, సాయి గణేష్, సురేష్, చందక అప్పలరాజు, మీసాల సత్యనారాయణ, గాడు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. చిన రుషికొండలో.. సుపరిపాలన - తొలి అడుగు లో భాగంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం జీవీఎంసీ 8 వ వార్డు చిన రుషికొండలో పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, కాలువలు పునర్నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే మంచినీరు సన్న ధార వస్తుండడం వల్ల ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, కొత్త పైపులైన్ వేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల విషయంలో చేసిన ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టిపల్లి సన్యాసిరావు, సారిపల్లి శ్రీను, దొరబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్‌యార్డు వద్ద బీపీఎంఎస్ ఆందోళన



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** బి పి ఎం ఎస్ ఫెడరేషన్ పిలుపు మేరకు దేశవ్యాప్త ఆందోళన లో భాగంగా చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యవర్గ సభ్యుడు బి. శ్రీనివాసరావు యూనియన్ నాయకులు కోరుబిల్లి వెంకట నాయుడు , పి. సురేష్ , అల్లిపిల్లి నరసింహ రాజు , ఆడారి రమేష్ , రవికుమార్ , పి . రాజు, కె .వెంకటేశ్వరరావు , గోపీనాథరెడ్డి , గొన్న మహేష్ , నొడగల శ్రీనివాసరావు, మోహనరావు , సాహు , భాను హరీష్, బాబు, లోవ రాజు, శేషు, రామక్రిష్ణ ,బండారు శివ ,కాసు బాబు , జెగదీష్, చింతాడ రమణ, శ్రీనుబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రీస్ హోటల్ 7వ వార్షికోత్సవ వేడుకలు




**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్ :** నగరం లో వి ఐ పి రోడ్ లో గల మంత్రీస్ హెూటల్ 7 వ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసం గా జరిగాయు . వార్షికోత్సవం సందర్భం గా టూరిస్ట్ లకు స్పెషల్ టారిఫ్ రేట్లతోను , రెస్టారెంట్ లో స్పెషల్స్ మెనులతోనూ ఆకట్టుకున్నారు . ఈ సందర్భం గా యాజమాన్యం సిబ్బందికి పలు ఆటల పోటీలను , సాంస్కృతిక కార్యక్రమ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసింది . ఆద్యంతం హుషారుగా సాగిన ఈ వార్షికోత్సవ వేడుకల్లో సిబ్బందితోబాటు మంత్రీస్ హెూటల్ చైర్మన్ కోటు మహేందర్ రెడ్డి , సీ ఇ ఒ రవిరత్నకిరీట్ , మానవ వనరుల విభాగాతిపతి అనిల తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి సౌత్ జోన్ మత్తు మందు వైద్య నిపుణుల సదస్సు



**విశాఖపట్నం, జూలై 3, మేజర్ న్యూస్ :** రోగులకు శస్త్ర చికిత్స సమయంలో మత్తు ఇంజక్షన్లు ఇవ్వడంలో వస్తున్న నూతన పోకడలు,అధునాతన వైద్య విధానాలపై చర్చించేందుకు ఈ నెల 4నుండి ఆరవ తేదీ వరకు మధురవాడలోని వైజాగ్ కన్వెన్షన్ లో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థిషియాలజీ 40వ సౌత్ జోన్ మరియు ఏపీ రాష్ట్ర 30వ వార్షిక సదస్సును నిర్వహిస్తున్నట్లు సదస్సు చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ కుచేల్ బాబు, చైర్మన్ డాక్టర్ డి.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వి రవి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ కూర్మనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షిక సదస్సుకు ఏడు రాష్ట్రాల నుండి 1500 మంది మత్తుమందు వైద్య నిపుణులు హాజరవుతారని వైద్య విద్యలో వస్తున్న మార్పులు మరియు మెలుకవలపై ఈ సదస్సులో చర్చిస్తామని తెలిపారు. మత్తు ఇంజక్షన్లు ఇవ్వడంపై వస్తున్న మార్పులు ఈ సదస్సులో చర్చకు రానున్నాయని ప్రయోగాత్మకంగా కూడా పలు అంశాలపై చర్చ జరుగుతుందని రోగులకు మెరుగైన వైద్యం అందివ్వడమే ధ్యేయంగా సదస్సులో నిర్ణయాలు తీసుకుంటామని వారు తెలిపారు మత్తుమందు వైద్య నిపుణులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరుకావాలని కోరారు.




## సుపరిపాలనకు "తొలి అడుగు"
## డోర్ టు డోర్ క్యాంపెనింగ్



**సబ్బవరం, జూలై 3, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో సుపరిపాలనకు "తొలి అడుగు"డోర్ టు డోర్ క్యాంపెనింగ్ జరిగినది. ఈ కార్యక్రమానికి ఏపీ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అమృతపురం గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారంలో ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి పార్టీ ఒక సంవత్సరం పూర్తి అవ్వడం చేత ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎంపీలను డోర్ టు డోర్ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, అంతేకాకుండా వారికి ప్రభుత్వ పథకాలలో తల్లికి వందనం, వృద్ధులకు పెన్షన్లు, రైతులకు వరి విత్తనాలు మొదలగు ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు అని గండి బాబ్జి చెప్పడం జరిగింది.గ్రామ ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జిలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## సుపరిపాలన అందించడమే ధ్యేయంగా కూటమి పాలన



**దేవరాపల్లి, జులై 3, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండలంలోని కొత్త పెంట, ములకలాపల్లి గ్రామాలలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండారు ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఎవరికి ఏ పథకం రాకపోయినా గ్రామ స్థాయిలో నాయకులు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పథకాలను అందుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలలో పార్టీ కార్యకర్తలతో కొంత సేపు సమావేశమయ్యారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీ, మండల నాయకులు సమిష్టిగా పనిచేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దొగ్గ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, కొత్తపెంట గ్రామ శాఖ నాయకులు బర్ల నాయుడు, చిరికి గోవింద, ములకలాపల్లి గ్రామ శాఖ నాయకులు చామంతుల వెంకన్న దొర, చామంతుల సంజీవ్, చల్లా నానాజీ, కోటిపల్లి నాయుడు, కడిమి నాగేశ్వరరావు, కె.సామల నాయుడు, అల్లు శ్రీనివాసరావు, రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో స్పిరిట్‌తో నకలి మద్యం తయారీ యూనిట్

## - అక్రమ తయారీదారులను వెనకేసుకొస్తున్న సంబంధిత అధికారులు






**పరవాడ, జూలై 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో నకిలీ మద్యం తయారీ చేస్తున్న స్థావరం పై ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ అధికారులు బుధవారం రాత్రి దాడులు జరిపారు. నకిలీ మద్యం తయారు చేయిస్తున్న అసలు సూత్రధారులను తప్పించి అక్కడ తయారు చేస్తున్నారని నెపంతో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఖాళీ బాటిల్స్ కొని స్పిరిట్ తో నకలి మద్యం తయారు చేసి ఆ పై బాటిల్ మాదిరి సీల్ చేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు రావడం తో అధికారులు దాడులు జరిపారు. ఇందుకోసం పరవాడ కొత్త కాలనీ సమీపంలో రెండు చోట్ల ఏకంగా యూనిట్లు పెట్టి మద్యం మాఫియా సాగిస్తున్నారు. అమలాపురం లో జరిపిన దాడుల్లో కొంత మంది పట్టుబడిన సంఘటన వెలుగు చూడటంతో వారు ఇచ్చిన సమాచారం తో పరవాడ లో సోదాలు నిర్వహించారు. దినిబట్టి చూస్తే పరవాడ లో నకలి మద్యం మాఫియా గ్రామంలో విచ్చల విడిగా చెలరేగుతుంది అనే చెప్పవొచ్చు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇతర రాష్ట్రాలు నుండి నకలి మద్యాన్ని దిగుమతి చేసుకునే వారు, ఇప్పుడు తాజాగా పరవాడ లో తయారీ చేపడుతున్నారు. వివిధ రకాలు స్పిరిట్ లు, లిక్విడ్లను ఉపయోగించి నకలి మద్యాన్ని తయారు చేసి ప్రభుత్వ ఆదాయానికి పంగనామం పెడుతున్నారు కేటుగాళ్ళు, గ్రామంలో బెల్ట్ షాపులు కు ఈ మద్యాన్ని సరఫరా చేస్తు అమ్మకాలు సాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే నకలి మద్యం విక్రయం ఎప్పటి నుండి ఎప్పటినుండి సాగిస్తున్నారు, ఈ మద్యాన్ని ఎక్కడెక్కడ తయారు చేస్తున్నారు, ఎక్కడనుండి కొనుగోలు చేస్తున్న విషయాలు ఎక్సైజ్ పోలీసులు వెల్లడించలేదు. మీడియా వారు అడిగిన ప్రశ్నలకు ముఖం చాటేసిన పరిస్థితి ఏర్పడగా, అయినప్పటికీ వివరాలు అడగగా ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పి చేతులు దులుపుకున్నారు. దీని వెనకాల కూటమి నాయకులు అండదండలు ఉండడం తో అధికారులుకు ఏమి చెయ్యాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మద్యం మాఫియా ఆగడాలు చెలరేగుతూనే వస్తున్నాయి. మండలంలో 11 షాపులకు అనుమతులు ఇవ్వగా, లాభాలు రాకపోవడంతో నష్టాలు భారంతో రెండు షాపులను మూసివేశారు. మండలం లో గల అన్ని మద్యం దుకాణాలు సిండికేట్ గా ఏర్పడి ఈ నకిలీ మద్యం మాఫియా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. నకిలీ మద్యం సేవిస్తే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని, దీనివల్ల ప్రధాన అవయవాలు చెడిపోయే ప్రమాదం కూడా ఉందని , వెంటనే మందు బాబులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మద్యం దుకాణాలు లైసెన్స్ లు రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కథ కొంతకాలంగా పరవాడ కేంద్రంగా అక్రమమత్యం తయారుచేసి అమ్మకాలు సాగిస్తున్న అటు ఎక్సైజ్ శాఖ అధికారులు గానీ ఇటు పోలీసు సిబ్బంది గానీ చూడకుండా వదిలేసారంటే ఏమిటని వీటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి అక్రమ మద్యం తయారీదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నేడు తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో పవర్ కట్

**రావికమతం, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఈపీడీసీఎల్ నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు గురువారం తెలిపారు. రాజాం నుంచి రావికమతం వరకు ఉన్న 33కేవి విద్యుత్ లైన్ పై వేలాడుతున్న చెట్లు కొమ్మలను తొలగించనున్నామన్నారు ఈ కారణంగా తట్టబంద గుడ్డిప, గొంప. తదితర గ్రామాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.



## అనకాపల్లి జిల్లా కలెక్టర్‌ని కలిసిన బుచ్చిరాజు



**సబ్బవరం, జూలై 3, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ ఎ ఎ పి) డైరెక్టర్ పి బివి ఎస్ ఎన్ బుచ్చిరాజు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సబ్బవరం మండలంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు తన సొంత నిధులను ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు జరిపించారు బుచ్చిరాజు. మండలంలో కొత్తగా నిర్మిస్తున్న దేవాలయాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. మరియు నిరుపేదల పిల్లలు చదువుకునేందుకు ఆర్థిక సహాయం,అందించారు. నిరుపేదలు అనారోగ్య సమస్యలతో ఆయన వద్దకు వస్తే వారికి వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందిస్తారు. అంతేకాకుండా గ్రామాల్లో చాలా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోరాడ శ్రీను, బర్ల రమణ, కోన సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


## వ్యవసాయ మార్కెట్ కమిటీ
### పాయకరావుపేట

ఆర్.ఒ.సి నెం. 25/2025 ది. 3-7-2025

**టెండరు ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం పాయకరావుపేట వారికి కావలసిన ప్రింటింగు బుక్స్, రిజిష్టర్లు, ఫారములు మొదలగునవి సరఫరాకుగాను జి.ఎస్.టి. (రిజిష్టర్డ్) కలిగిన సంస్థలు, సరఫరాదారుల నుండి సీలువేసిన టెండర్లు ఈ కార్యాలయములో **ది. 16-07-2025 మధ్యాహ్నం గం. 3-00 లోపు వరకు స్వీకరించి అదేరోజు సా. గం. 4.00 లకు** టెండరుదార్ల లేక వారి ప్రతినిధుల సమక్షములో టెండర్లు తెరువబడును. సదరు సామాన్లు సప్లయి చేయువారు **ది. 11-07-2025 వ తేది** లోపు ఈ కార్యాలయము పని చేయు వేళలయందు స్వయముగా వచ్చి టెండరు షెడ్యూలు నిమిత్తం దరఖాస్తు చేయవలెను. గడువు తేది తరువాత వచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు. **ది. 11-07-2025 వ తేది** లోపు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసిన అర్జీదారులకు షెడ్యూల్సు **14-07-2025 తేదిన మధ్యాహ్నం 3 గంటల వరకు** షెడ్యూలు సరఫరా చేయబడును. షెడ్యూలు ఒకటికి **రూ. 50/-లు** చొప్పున సొమ్ము చెల్లించి షెడ్యూలు తీసుకొనవలెను. బిల్లు సొమ్ము సి.ఎఫ్.యం.ఎస్. ద్వారా చెల్లించబడును, వివరములు పొందగోరువారు ఈ కార్యాలయం పనివేళలయందు స్వయముగా వచ్చి తెలుసుకొనవలెను.

ఇట్లు

**పర్సన్-ఇన్ చార్జి**
వ్యవసాయ మార్కెట్ కమిటీ, పాయకరావుపేట

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, జూలై 3, మేజర్ న్యూస్:** వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్త చెందకుండా చర్యలు తీసుకోవాలని రామకృష్ణ రాజు సూచించారు. నెల్లిమర్ల మండలం అలుగోలు గ్రామంలో గురువారం నిర్వహించిన పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి పథకాల ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని చెప్పారు. తడిపొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శంకర్ జగన్నాథం, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కోసం రైతులను ఇబ్బందులు పెట్టవద్దు



**బొబ్బిలి, జూలై 3, మేజర్ న్యూస్:** రైతులను ఎరువుల కోసం ఇబ్బందులు పెట్టినా సహించేది లేదని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు గురువారం బొబ్బిలి లో ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందులో భాగంగా ఎరువుల నిల్వలను తనిఖీ చేసి ఎంతవరకు ఎరువులు లబ్ధి ఉన్నది రైతులకు అనేది నిర్వహించి రైతులకు సరైన ధరకు అమ్మాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది పెట్టొద్దని ఆదేశిస్తూ ప్రస్తుతం మన బొబ్బిలి మండలంలో ఎటువంటి ఎరువులు కోర్తా లేదనీ రైతులు అనవసరంగా అనవసరమైన వార్తలు విని ఆత్రుత పడి అవసరానికి మించి ఎరువులు ముందుగా నిల్వ చేసుకోవడం లాంటివి కాకుండా అవసరం మేరకు మాత్రమే ఎరువు తీసుకున్నటై ఎటువంటి ఇబ్బంది లేదు. కావున రైతులు ఈ విషయాన్ని గ్రహించి దయచేసి అనవసరమైనటువంటి పుకారులను అపోహలను నమ్మకుండా మన మండలంలో ఉన్న ఎరువులు అన్నీ కూడా రైతులుకి అందచేయడం జరుగుతుంది.అయితే రైతు సేవా కేంద్రాల్లో ఉన్నటువంటి ఎరువులను ఈ నెల 10వ తారీఖు తర్వాత నుంచి మాత్రమే పంపిణీ చేసాం కాబట్టి రైతులకు ఎరువుల ఇబ్బంది గాని కోరతలేదని తెలియజేయడం జరుగుతుంది.

## క్రిస్టియన్ చారిటబుల్ రిలీజిన్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా క్రైస్తవ దినోత్సవం వేడుకలు




**సీతానగరం జులై 3 మేజర్ న్యూస్:** మండలం జోగంపేటగ్రామం ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో క్రిస్టియన్ చారిటబుల్ రిలీజిన్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం భారతీయ క్రైస్తవ దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ జాకాబ్ మాట్లాడుతూ క్రీస్తుశకం 52వ సంవత్సరంలో ఏసుక్రీస్తు శిష్యుడు అపోస్తలుడు పరిశుద్ధ తోమ భారతదేశమునకు ఏసుక్రీస్తు సందేశమును తీసుకొని వచ్చి క్రీస్తుశకం 72వ సంవత్సరంలో హత సాక్షిగా మరణం పొందెను అప్పటినుండిభారతదేశమునకు క్రైస్తవ్యం అందించిన విద్య వైద్య మరియు సామాజిక పూర్వ అభివృద్ధికి స్మరించుకొనుచు మున్ముందు కూడా దినభివృద్ధిలో పాలి భాగస్తులంగా ఉండదని సంతోషంగా తెలియజేశారు ఈ సందర్భంగా పేదవాళ్లకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఏడాది కూటమి పాలనపై ఇంటింటా కరపత్రాలు పంపిణీ



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సంతోష పురం గ్రామంలో గురువారం అరకు పార్లమెంట్ బి సి సెల్ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబాబు) ఆధ్వర్యంలో ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం అరుకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు అంబటి తవిటినాయుడు(రాంబాబు) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుందన్నారు.అదేవిధంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని అంబటి తవిటినాయుడు పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేయడం జరుగుతుం దన్నారు.ఈకార్యక్రమంలో కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు అంబటి రామకృష్ణ, ఎంపిటిసి ప్రతినిధి యామల శ్రీనువాసరావు, బూత్ కన్వీనర్ వెంకటేశ్వరబ్రహ్మ, దత్తి పరిసి నాయుడు, జి శ్రీను, ఏ రామి నాయుడు జనార్ధన్ తోపాటు నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నారు.



ప్రస్తుతం గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు పార్వతీ పురం ప్రధాన విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా జరుగు తోంది. అయితే గాలులతోపాటు ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడిన సమయంలో పార్వతీపురం నుంచి గరుగుబిల్లి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.విద్యుత్తు సరఫరా నిలిచిపోతున్న సమయంలో విని యోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా సీతానగరం మండలం బూర్జి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఉండేలా దాదాపు రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయం తో ప్రత్యేకంగా లైను ఏర్పాటు పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి.ఈమేరకు బూర్జి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గరుగుబిల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా నిమిత్తం అవసరమైన పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నాం 12 గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, రావుపల్లి కొత్తూరు, తులసిరామినా యుడువలస, గొట్టివలస ,మరు పెంట, దలాయివలస, బురద వెంకటాపురం, పెద్దూరు, కొత్తపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా నాగూరు విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు కారణంగా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని ఏఈ శ్రీనువాసనాయుడు పేర్కొన్నారు. నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈ విషయాన్ని గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనా యుడు తెలిపారు.

## యస్.సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం




**గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (మేజర్ న్యూస్) :** ప్లాస్టిక్ రహిత గుడ్డ సంచులను ప్రతి ఒక్కరు వాడుకొని పర్యావరణ సమతుల్యతను కాపాడాలని కురుపాం మండల తాసిల్దార్ కే.జయ అన్నారు. గురువారం యస్.సొసైటీ సహకారంతో తయారు చేసిన క్లాత్ బ్యాగ్ (గుడ్డ సంచులు)లను బియ్యాల వలస పంచాయితీ సర్పంచ్ పువ్వుల ఆజ్జరికి, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు కార్యాల యానికి వచ్చిన ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి చెప్పి గుడ్డ మరియు జ్యూట్ తో తయారు చేసిన బ్యాగ్ లు వాడటం ద్వారా పర్యావరణం పరిరక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. అనంతరం యస్.సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ, ఆదివాసీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగం పై సరైన అవగాహన లేక ప్లాస్టిక్ వినియోగం చాలా ఎక్కువగా ఉందనీ కావున బియ్యాలవలస, గోటివాడ మరియు రస్తా కుంటుబాయి పంచాయితీల్లో ముందుగా ప్లాస్టిక్ వ్యతిరేకంగా అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్ వినియో గించేలా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు బియ్యాలా వలస పంచాయితీ మాజీ సర్పంచ్ పువ్వుల పత్తి పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (మేజర్ న్యూస్):** కురుపాం మండలం, మొండెంఖల్లు గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ పూజారి బాల బాబు మిశ్రో, కొండవీధికి చెందిన గజపతి కుర్మారావు కుటుంబ సభ్యులను అలాగే కొండబారిడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తోయక జగదీష్ ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం వారి స్వగృహాలకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కె. కొండయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, విప్లవ కుమార్, రంజిత్ కుమార్ నాయకో, సుబ్బలక్ష్మి, శ్రీను, మంజువాణి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో విద్యార్థుల నమోదు పెరగాలి



**గరుగుబిల్లి, జులై 3, మేజర్ న్యూస్:** మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంపుదల చేయాలని మండల విద్యాశాఖ అధికారి (1)సామల సింహాచలం అన్నారు.మండల పరిధిలోని గిజబ, నాగూరు మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను మండల విద్యా శాఖ అధికారి సామల సింహాచలం గురువారం సందర్శించారు.ఈసంద ర్భంగా గిజబ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల స్థాయిని పరిశీలించారు.నాలుగు,అయిదు, తరగతుల విద్యార్థులతో ఆంగ్లం, తెలుగు పాఠ్యాంశాలను చదివించా రు.విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయు లకు సూచించారు.అదేవిధంగా పాఠ శాల ఆవరణలో కిచెన్ గార్డెన్ తప్పని సరిగా పెంచాలని ఆదేశించారు. అనంతరం నాగూరు మోడల్ ప్రైమ రీ స్కూల్ ను సందర్శించి విద్యార్థుల పఠన మరియు లేఖన నైపుణ్యాలను పరిశీలించారు.నోట్ పుస్తకాలను పరిశీలించిన అనంతరం చక్కటి దస్తూరితో రాసిన విద్యార్థుల ను అభినందించారు.ఈకార్యక్ర మంలో ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ మరడాన కృష్ణ , క్లస్టర్ హెచ్ ఎం రాజేశ్వరరావు, సి ఆర్ పి శంకర్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జోరు వానలో కూడా సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (మేజర్ న్యూస్):** జోరుగా కురుస్తున్న వానలో కూడా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురం మండలం, కేదారిపురం పంచాయతీలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే బృందానికి పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైందని అన్నారు. ప్రజల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలు మెచ్చిన పాలన అందించామని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఒక్కరికే రూ.15 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇంట్లో ఎంతమంది చిన్నారులు ఉంటే వారందరికి 13 వేలు చెప్పున్న తల్లి ఖాతాలో జమ చేసిన విషయాన్ని వివరించారు.అలాగే కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణ రావు, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నాయకులు వెంకట్రావు, బుజ్జేశ్వరరావు, మురళి, ప్రసన్న, నాగమణి, జానకి, దామోదర్ రావు, అప్పలస్వామి, చలపతి, రామకృష్ణ, రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)



**విజయనగరం టౌన్, జూలై 3, మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ విజయనగరం, ఫూల్ బాగ్ రోడ్డు లో గల జగన్నాథ ఫంక్షన్ హాల్ నందు విజయనగరం జిల్లా పరిషత్ పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో గురువారం నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా విస్తృత స్థాయి సమావేశం కార్యక్రమంలో కీర్తి శేషులు డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో తొలిసారిగా పాల్గొన్న ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## వైకాపా విస్తృత స్థాయి సమావేశంకు అధిక సంఖ్యలో తరలి రావాలి: కేతిరెడ్డి



**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 గంటలకు పార్వతీపురంలో నిర్వహించనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు మండలం నుంచి నాయకులు,కార్య కర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తెలిపారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షి త్ రాజు అధ్యక్షతన జిల్లా వైఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈసమావే శముకు ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి వర్యులు కురసాల కన్నబాబు పాల్గొం టున్నారన్నారు. అదే విధంగా మాజీ మంత్రు లు, పార్లమెంట్ పరిశీల కులు, ఎంపీ, ఎమ్మెల్సీ,నియోజకవర్గ సమన్వయ కర్తలు, మాజీ ఎమ్మెల్యే లు మరియు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. మండ లం నుంచి అధిక సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు, విస్తృతస్థాయి సమావేశానికి తరలి రావాలని అచ్యుతరావు కోరారు.

## పాలి టెక్నిక్ 2వ ఏడాది ఫలితాల్లో కొట్యాడ బెహరా కాలేజీ విద్యార్థుల ప్రతిభ




**లక్కవరపుకోట, జూలై 3 (మేజర్ న్యూస్):** మండల లోని కొట్యాడ గ్రామ కేంద్రం గా నడప బడుతున్న బెహరా పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు జులై నెలలో టెక్నికల్ బోర్డు విడుదల చేసిన 4 వసెమిస్టరు పరీక్షల ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నట్లు కళాశాల డైరెక్టర్ విజయ్ బెహరా గురువారం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 36 ఎకరాల సువిశాల ప్రాంగణం లో ఉత్తమ ఫ్యాకల్టీ ద్వారా సీఎం ఈ ఈ సి ఈ ట్రిపుల్ ఈ మెకానికల్ సి వి ల్ బ్రాంచ్ ల లో జాయిన్ అయ్యే ఇద్యార్థులకి విద్యా బోధన అధునాతన ల్యాబ్ ఫెసిలిటీ తో చేస్తున్నామని ఈ కళాశాల ప్రాంగణం లో అథ్లెటిక్స్ గ్రౌండ్ స్విమ్మింగ్ పూల్ 5 ఎకరాల్లో ప్లే గ్రౌండ్ లో విద్యార్థుల్లో శా రీరక మానసిక శక్తిని పెంచేందుకు యోగా తరగతులు నిర్వహిస్తూ ఉత్తమ రిజల్ట్స్ తెచ్చుకుని ఉత్తమ విద్యార్థులు గా తయారు చేసే సంకల్పం తో కళాశాల సిబ్బంది యాజమాన్యం ప్రణాళికా బద్ధంగా పని చేస్తున్నట్లు ఆమె తెలిపారు నూతనంగా పోలిటెక్నిక్ కోర్స్ లో జాయిన్ అయ్యే ప్రతి విద్యార్థికి ఉచితంగా లాప్ టాప్ లేదా ట్యాబు ఇవ్వడం జరువుతుంది అని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత వాతావరణం లో గురుకులాన్ని తలపించే వాతావరణము లో విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యను పొందవచ్చు అని ఈ కళాశాలలో విద్యార్థులను ప్రతిబా వంతులు గా తీర్చి దిద్ది వారి భవిష్యత్తు కి మంచి మార్గాన్ని చూపించడం మా బాధ్యత గా భావిస్తూ విద్యను బోధించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు అడ్మిషన్స్ జరువుతున్నాయని అన్నారు మంచి మార్కులు తెచ్చు కున్నా విద్యార్థులను దానికి కారణం అయిన సిబ్బందిని ఈ సందర్భంగా ఆమె అభినందించారు ఈ కార్యక్రమం లో ప్రతినిధి సిద్దు ప్రిన్సిపాల్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రసాయన ఎరువులు తగ్గించు కొని ప్రకృతి వ్యవసాయం దృష్టి పెట్టండి



**సీతంపేట జూలై 3 మేజర్ న్యూస్:** సీతంపేట మండల కుసుమి గ్రా పంచాయితీ పరిధిలో గల రైతు సేవ కేంద్రం లో గిరిజన రైతులకు 100% శాతం రాయితీ పై కందులు మా రాగులు పంపిణీ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రైతుకు ఎకరాకు 500 గ్రాముల కందులు మరియు 2 కేజీల రాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భం లో మాట్లాడుతూ గిరిజన రైతులందరూ తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు మారి, వ్యవసాయాన్ని ఆరోగ్యకరం చేసుకోవాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి బిడ్డక సంధ్యారాణి ,నిమ్మక నాగేశ్వరరావు, పాలక శశికళ, ఇమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 3 (మేజర్ న్యూస్):** ఈ ఖరీఫ్ సీజన్ కు గాను గిరిజన రైతులకు శత శాతం రాయితీపై కందులు, రాగి, మినుము, కొర్ర విత్తనాలను పంపిణీ చేశామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన రైతులకు విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను గిరిజన రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ మేరకు కందులు 74 క్వింటాలు, రాగులు 23 క్వింటాలు, కొర్రలు 3.8 క్వింటాళ్లు చెప్పున కురుపాం నియోజకవర్గానికి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఏడి ఆర్. అన్నపూర్ణ,గుమ్మలక్ష్మీపురం ఏవో పి. శంకరరావు, కురుపాం ఏవో నాగేశ్వరరావు, గరుగుబిల్లి ఏవో కే.జోత్స్న, జిఎం వలస ఏవో ఆర్.విజయ భారతి, మండల తెదేపా కన్వీనర్ అడ్డాకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ‘తొలిఅడుగు’కార్యక్రమం




**గరుగుబిల్లి, జూలై 3, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే దుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నగిరెడ్డి సింహాచలంనాయుడు, గుంట్రెడ్డి శ్రీరాములునాయుడుల ఆధ్వర్యంలో ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనేపథ్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించా రు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం అనంతరం టిడిపి నాయకులు సింహాచలంనాయుడు, శ్రీరాములునాయుడులు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసు కోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయ డం జరుగుతుం దన్నారు. ఈకార్య క్రమంలో అరసాడ జోజి, చింత రమేష్, గులిపల్లి శ్రీనువాసరావు, రంభ వెంకటనాయుడు,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలుకు, సైబర్ నేరాలకు వ్యతిరేకంగా పోరాడుదాం: డీఐజీ గోపీనాథ్






పాచిపెంట, జూలై 3, మేజర్ న్యూస్: మాదకద్రవ్యాల దుష్ప్రభావలు, సైబర్ నేరాలు వల్ల కలిగే అనర్థాలు, మహిళల రక్షణ పై ప్రజలకు, విద్యార్థులకి, యువతకు అవగాహన తప్పనిసరి అని విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి.ఐపిఎస్ సూచించారు. గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కు విచ్చేసిన విశాఖ పట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, ఐపిఎస్ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం . పాచిపెంట మండలం పి. కోనవలస లో గల గిరిజన సంక్షేమ బాలికల కళాశాల నందు ఏర్పాటు చేసిన సంకల్పం కార్యక్రమానికి హాజరయ్యి, అక్కడ చదువుతున్న విద్యార్థిని లతో డిఐజి గోపీనాథ్ జెట్టి మమేకమై వారిని సమావేశపరిచి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను, సైబర్ నేరాలు వల్ల జరిగే అనర్థాలను, మహిళల రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే శక్తి యాప్ గురించి తెలియజేసి వాటినుంచి విద్యార్థినిలు ఎలా రక్షణ పొందాలో వివరించి వారిని చైతన్యపరిచాలనే ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు "సంకల్పం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి.ఐపిఎస్ మాట్లాడుతూ.....మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను మీ యువత ద్వారానే ప్రజలకు, వివరించి వారిలో చైతన్యం తీసుకొని వచ్చి, వారిలో మార్పు తెచ్చి, విద్యార్థులు, యువత డ్రగ్స్ బారిన పడకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనకు వారిలో అవగాహన ముఖ్యమని భావనతో "సంకల్పం", "మాదక ద్రవ్యాలుకు వ్యతిరేకంగా పోరాడుదాం" అనే కార్యక్రమం ద్వార అవగాహనా కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో నేరాలు పరంగా ఈ మధ్య కాలంలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల్లో మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు కేసులు ఘననీయంగా పెరిగిపోయినాయి.గంజాయి రవాణా చేయడం గాని త్రాగడం గాని పండించడం గాని నేరం కింద పరిగణించబడుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత సరైనటువంటి మార్గంలో పడకుండా ఎక్కడైనా తప్పు త్రోవ పట్టినట్లయితే అది మీ యొక్క వ్యక్తిగత నష్టమే కాకుండా సమాజానికి కూడా చెడు జరుగుతుంది అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం విద్యార్థులను ఉద్దేశించి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎవరైతే పని చేసుకునే యువత ఉన్నారో వాళ్లు ఎక్కువగా ఈ గంజాయికి బానిసవుతున్నారని ఈ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో అమాయకులు నిరక్షరాస్యులు తెలిసో తెలియకో వీటి మత్తులో పడుతున్నారని దానివల్ల జీవితం నాశనం అవుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేయడం సేవించడం మన ఆధీనంలో ఉంచుకోవడం నేరమని ఈ నేరాలలో పడేటువంటి శిక్ష చాలా పెద్దదని, సుమారు 20 సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల అలాంటి నేరాలు తెలిసి గాని తెలియక గాని మనం ఇరుక్కోకూడదని తెలియజేశారు. వాటివల్ల సమాజంలో గౌరవప్రద జీవనం గడపడం కూడా కష్టమని ఇవన్నీ గుర్తుపెట్టుకుని ముందుకు సాగాలని తెలియజేశారు. గంజాయి రవాణాకి ముఖ్యంగా అమాయకుల్ని, చిన్నపిల్లల్ని వాడుతున్నారని వాళ్లకి ఖర్చులకి డబ్బులని ఎరగా చూపి వారి యొక్క బ్యాగులలోను స్కూల్ పిల్లల బ్యాగుల్లోను గంజాయి పెట్టి సరఫరా చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా చాక్లెట్ల రూపంలో కూడా గంజాయిని అందజేస్తున్నారు. కావున అటువంటి వాటికి కూడా దూరంగా ఉండాలని తెలియజేశారు. సైబర్ క్రైం, సోషల్మీడియా నేరాలు, మహిళలపై అఘాయిత్యాలు పెరిగాయని, డిజిటర్ అరెస్టు, పార్సిల్స్, , ఉద్యోగాలు ఇప్పిస్తాం అని అత్యాశ చూపడం పేరుతో



వచ్చే ఫోను కాల్స్ ను నమ్మవద్దని ఒటిపి ,వ్యక్తిగత వివరాలు ఎవ్వరికి తెలియజేయరాదని తెలియజేసారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు, ఎవరైనా సైబర్ నేరాల వల్ల నగదు పోగొట్టుకున్నప్పుడు భయభ్రాంతులకి లోనవకుండా తక్కువ సమయంలో"గోల్డెన్ అవర్" విషయాన్నీ వెంటనే 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. అల చేయడం వల్ల నగదు బదిలీ కాకుండా నిలవరించవచ్చు అని తెలియజేసారు.ఈ తరహా నేరాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కల్పించడమే ప్రధానమన్నారు. మీకు తెలిసిన విషయాలను క్షేత్ర స్థాయిలో మీ బంధువులు, స్నేహితులకు అవగాహన కల్పించి, డ్రగ్స్ కు అలవాటు పడకుండా, సైబరు మోసాలకు గురికాకుండా చూడాలని కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకి డిఐజి గోపినాథ్ జట్టి,ఐపిఎస్ కోరారు. జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ మాట్లాడుతూ....... గంజాయి మత్తులో దించదానికి చాలామంది ఎదురు చూస్తున్నారని సరదాగా చేసే పని జీవితాన్ని నాశనం చేస్తుందని గంజాయి సేవించడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుందని తెలియని శక్తి లభిస్తుందని చెప్పి మిమ్మల్ని వాటికి దగ్గర చేస్తుంటారని తెలియజేశారు. డ్రగ్స్ వాడటం వల్ల మన మెదడు మన ఆధీనంలో ఉండదని సమాజంలో పేరు ప్రతిష్టలు కూడా దెబ్బతింటాయని చదువు మీద ఆసక్తి ఉండదని మత్తుపదార్థాలు ఇంకా ఇంకా కావాలని దానివల్ల ఆర్థికంగా ఇబ్బంది పడి డబ్బులు కోసం మనకు తెలుసో తెలియకో నేరాలకు పాల్పడుతుంటామని అన్నారు. వాటి వల్ల జీవితం సర్వనాశనం చేసుకుంటూ జైలు పాలు అవ్వాల్సి వస్తుందని తెలియజేశారు. గంజాయి కేసుల్లో కఠిన శిక్షలు ఉంటాయని కూడా తెలియజేశారు. ఈ మధ్యకాలంలో సమాజంలో గంజాయిని చాక్లెట్ల రూపంలో కూడా తయారు చేసి వాటిని అమ్ముతున్నారని అటువంటివి ఏమైనా మీ దృష్టిలో ఉంటే మాకు సమాచారం అందించాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే 1930 కి కాల్ చేయాలని మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే 1972 కి సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ డివిజనల పోలీస్ ఆఫీసర్ అంకిత సురాన , సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , పాచిపెంట ఎస్ ఐ వెంకట సురేష్, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# భక్తుల అన్నప్రసాదానికి కోట్ల ఆపన్న హస్తం

**షిరిడి సాయి అన్న ప్రసాద వితరణకు కోట్ల భారీ సాయం . వస్తు సామాగ్రి రూపంలో రూ.70వేల వితరణ**



పూసపాటిరేగ, జూలై 3, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంగా నిలిచిన కోట్ల రఘు, ఆధ్యాత్మిక చింతనలోనూ భక్తి భావంతో పరవసుడు అవడంతో పాటు వేలాదిమంది భక్తుల ఆకలిని తీర్చేందుకు గురు పౌర్ణమి పర్వదినాన అన్నదాన ప్రసాద వితరణకు దాతృత్వం చాటుకున్నారు కోట్ల రఘు. తను వంతు ఆర్థిక సాయం గా వేలు విలువచేసే వంట సామాగ్రి దినుసులు అందించడం ద్వారా శిరిడి సాయి ట్రస్ట్ నిర్వాహకులు కోట్ల అందించిన దాతృత్వం అభినందనీయమంటూ ఉప్పొంగిపోయారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన జనసేన నేత, స్థానిక సర్పంచ్ అయిన కోట్ల రఘు పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మానవీయ కోణంలో కూడా తన సొంత సొమ్మును విచ్చిస్తూ ఆర్థిక సాయం చేస్తూ వస్తున్నారు. తాజాగా కందువలస సమీపంలో ఉన్న శిరిడి సాయి ఆశ్రమం గురు పౌర్ణమి పర్వదినాన వేలాదిమంది భక్తులు వస్తుంటారు. వచ్చిన భక్తులు ఎవరు ఇబ్బందులు పడరాదన్న ఉద్దేశంతో భక్తుల అన్నదాన కార్యక్రమంలో భాగంగా శిరిడి సాయి ఆశ్రమములో ఉన్న సాయి గురువు విజయరామయ్యను కోట్ల రఘు గురువారం కలిశారు. భక్తులకయ్యే అన్నదానం నిమిత్తం తన సొమ్ముతో భరించేందుకు సిద్ధంగా ఉన్నానని, వంట సామాగ్రి నిమిత్తం అంచనాగా 20 బియ్యం ప్యాకెట్లతో పాటు 20 రిఫండ్ ఆయిల్ తో వంట నిర్వాహణ సామాగ్రి ని రూ. 70 వేలు కావడంతో ఆ సామాగ్రిని గురు పూజ్యులు అమ్ముల సాంబశివరావు ఆధ్వర్యంలో సాయి గురువు బొడ్డు విజయరామయ్య సమక్షంలో కోట్ల రఘు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా విజయరామయ్య మాట్లాడుతూ ఇంత భారీ వితరణ కార్యక్రమం కోట్ల అందించిన ఆర్థిక సహకారం, సేవా నిరీతి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సేవకులు, రుత్వికలు, భక్తులు పాల్గొన్నారు.

# బూర్జ గ్రామస్తులతో ఎమ్మెల్యే విజయ్‌చంద్ర సమీక్ష



సీతానగరం, జూలై 3, మేజర్ న్యూస్: మండలం బూర్జ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గురువారం ఉత్సాహంగా జరుగింది. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, అన్ని శాఖల అధికారులతో గ్రామంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కష్టాలు, రోడ్లు కాలువలు లేకపోవడం, విద్యుత్ సరఫరాలో ఆటంకాలు, అనారోగ్య సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర సంబంధిత అధికారులతో చర్చించి ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో చాలామంది జ్వరంతో బాధ పడుతుండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే తక్షణం ఆరోగ్యం శిబిరం ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. రోడ్లు కాలువలు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే తమ గ్రామం పట్ల చూపిన ఆదరాభిమానాలకు బూర్జ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ ఇలా తమ సమస్యలను వినే నాధుడే లేకపోయారని, ఎమ్మెల్యే విజయ్ చంద్ర చొరవతో తమ కష్టాలు గట్టెకుతాయని వారంతా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బూర్జ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అబ్జర్వ్ అప్పలనాయుడు, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వైఎస్ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి: పరీక్షితరాజు



గుమ్మలక్ష్మీపురం, జులై 3 (మేజర్ న్యూస్): ఈనెల 5న వై ఎస్ ఆర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షితరాజు తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్,మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ మంత్రులు, పార్లమెంట్ పరిశీలకులు, ఎంపీ, ఎమ్మెల్సీ,నియోజకవర్గ సమన్వయకర్తలు మాజీ ఎమ్మెల్యే లు, ముఖ్యనాయకులు హాజరవుతారని, కావున శనివారం పార్వతీపురం సౌందర్య థియేటర్ దగ్గరలో గల రాయల్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నందున పార్టీ శ్రేణులు,మండల పార్టీ అధ్యక్షులు,జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు,జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం నుండి మండల స్థాయి పార్టీ కమిటీల వరకు వివిధ హోదాలో గల సభ్యులు, ఎంపిపి లు, జడ్పీటీసీ లు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు, మాజీ డిసిసిబి,మాజీ డిసిఎంఎస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు,కార్పొరేటర్ లు,కౌన్సిలర్ లు, సర్పంచ్ లు , ఎంపిటిసి లు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే పంచాయతీ అభివృద్ధి: గోవింద




**పూసపాటిరేగ, జులై 3, మేజర్ న్యూస్:** పంచాయతీని ఆదర్శవంతంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని సర్పంచు ప్రతినిధి కూనిశెట్టి గోవింద అన్నారు. మండలంలోని కని మెట్ట పంచాయతీ గ్రామ సభ పంచాయితీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక ఆధ్వర్యంలో సర్పంచు ప్రతినిధి కూనిసెట్టి గోవింద అధ్యక్షతన గురువారం జరిగింది. పంచాయతీ పరిధిలో కనిమెట్టతో పాటు గుండపరెడ్డి పాలెం గ్రామాలు ఉండగా రెండు గ్రామాలను అభివృద్ధి చేసేందుకు భవిష్యత్తు ప్రణాళికను గ్రామ సభలో చర్చించారు. ముఖ్యంగా రహదారులతో పాటు ముఖ్యంగా రహదారులతో పాటు సీసీ కాలువలా నిర్మాణాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతినిధి కూనిసెట్టి గోవింద మాట్లాడుతూ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు ప్రజల అందరి సహకారంతో పాటు తోడ్పాటును అందించాలన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణతో పాటు శుద్ధ జలాలు, బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒకపక్క కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూనే అర్హులైన పేదలకు సంక్షేమ కార్యక్రమాలను కూడా అందజేస్తున్న విషయాన్ని గ్రామ సభలో గోవింద వివరించారు. గ్రామసభను ఉద్దేశించి జనసేన మండల కన్వీనర్ జలపారి శివ మాట్లాడుతూ పంచాయతీ పరంగా ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రజలు కూడా విచక్షణతో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పంచాయతీ పరంగా బహిరంగ మలవిసర్జన కార్యక్రమం వలన పంచాయతీ గౌరవం దెబ్బతింటుందని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకునేలా అలవాటపడాలని ఈ సందర్భంగా గ్రామ సభ ఉద్దేశించి అన్నారు. శుద్ధ జలాల వినియోగంలో కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బాయిల్ చేసిన నీటిని తాగడం ద్వారా కాలానుగుణ వ్యాధులను అరికట్టవచ్చునని అభిప్రాయాన్ని శివ వ్యక్తం చేశారు. ముందస్తు చర్యలు తీసుకోకుంటే గొర్లలో గతంలో ఎనిమిది మంది డయేరియా కు చనిపోయారని అటువంటి పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గ్రామ సభ ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతినిధి డొప్ప జోగులు, జలపారి శ్రీను, వివిధ శాఖల అధికార సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## సుపరిపాలన , రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ అజెండా: మంత్రి శ్రీనివాస్



**దత్తిరాజేరు, జూలై 3, మేజర్ న్యూస్:** రాష్ట్రం లో సుపరిపాలనతో పాటు, సంక్షేమము, అభివృద్ధి అజెండాతో కూటమి ప్రభుత్వం పనిచేయడం జరుగుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలో వి కృష్ణాపురం, ఇంగిలాపల్లి గ్రామాలలో గురువారం సాయంత్రం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తొలుత ఆయా గ్రామాలలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యంగా ఆయా ఇండ్లలో ఉన్న యువతతో మాట్లాడి ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. కొంతమంది స్థానికులు తమ సమస్యలు తెలియజేయగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పీవీవిగోపాల రాజు, మండల పార్టీ అధ్యక్షులు చ కిషోర్ వచ్చాను ఇప్పుడే చప్ప చంద్రశేఖర్, పార్టీ నాయకులు బోడ సింగి సత్తిబాబు, బెజవాడ బంగారు నాయుడు, మిత్తి రెడ్డి ఈశ్వరరావు, మజ్జి మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట వెంకటలక్ష్మి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ బూతు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్

### ప్రారంభించిన విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. గోపినాద్ జట్టి





**పార్వతీపురం, జులై 03, మేజర్ న్యూస్** :రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా, ట్రాఫిక్ నియంత్రణకు, శాంతి భద్రత పరిర క్షణకు, విసిబుల్ పోలీసింగ్కు కేటాయించిన 41 నూతన ద్విచక్ర వాహనాలను విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. గోపినాద్ జట్టి,జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోషల్ మీడియా,సైబర్ సెల్, మినీ ట్రైనింగ్ సెంటర్ను రేంజ్ డిఐజి ప్రారంభించారు.క్రౌడ్ కంట్రోల్ చేసేందుకు మోటారు సైకిళ్ళుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించినట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,త్వరలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లుకు మోటారు సైకిళ్ళును అందజేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు.హెల్మెట్ ను భారంగా కాకుండా బాధ్యతగా ధరించి ప్రాణ రక్షణ పొందండి.పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రమైన పార్వతీపురం పట్టణం నందు నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ను జూలై 03న ప్రారంభించడానికి విచ్చేసిన విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాద్ జట్టి,కి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, పూలమొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం మేళ వాయిద్యాలతో, వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా నూతనంగా నిర్మించిన పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్ ను పచ్చ రిబ్బన్ కత్తిరించి అట్టహాసంగా ప్రారంభించారు. నేడు వేగంగా పెరుగుతున్న ట్రాఫిక్ ను కంట్రోల్ చేయడానికి ,రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించే నేపథ్యంలో, విసిబుల్ పోలీసింగ్కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు పోలీస్ శాఖకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన 41 కొత్త మోటారు సైకిళ్ళును పార్వతీపురం మన్యం జిల్లాకు కేటాయించడమైనదని డిఐజి తెలియజేసారు.సదరు మోటారు సైకిళ్ళును ఈరోజు జిల్లా కేంద్రం లోని పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ స్టేషన్కు ఎదురుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాద్ జట్టి, పచ్చజెండాను ఊపి ప్రారంభించారు. కేటాయించిన వాహనాలను అధికారులు,సిబ్బంది ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, హేల్మట్లను ధరించి పెట్రోల్ బంకు నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలి గా వాహనాలను నడిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి. గోపినాద్ జట్టి, మాట్లాడుతూ రహదారి భద్రత మరియు ట్రాఫిక్ రెగ్యులేషను విధులను, విసిబుల్ పోలీసింగ్ను సమర్ధవంతంగా నిర్వహిచేందుకు పార్వతీపురం మన్యం జిల్లాకు క్రొత్తగా 41 మోటారు సైకిళ్ళును రాష్ట్ర డిజిపి కార్యాలయం కేటాయించిందన్నారు. వీటిలో 25 పల్సర్ యన్ యస్ 150 సిసి మోటారు సైకిళ్ళు, 06 రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిలు, 10 అప్పాచి మోటార్ సైకిల్స్ కలవన్నారు. అందులో 11మోటార్ సైకిళ్ళుకు సైరన్, బ్లింకర్స్. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, క్రౌడు కంట్రోల్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. ఈ మోటారు సైకిళ్ళును జిల్లాలో ట్రాఫిక్ అవాంతరాలు తరుచూ ఏర్పడుతున్న పోలీసు స్టేషన్లుకు, రహదారి ప్రమాదాలు తరుచూ జరుగుతున్న పోలీసు స్టేషన్లుకు కేటాయించనున్నా మన్నారు. ఈ మోటారు సైకిళ్ళును సంబంధిత పోలీసు స్టేషను సిబ్బంది వినియోగించి, ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడిన ప్రాంతాలకు, రహదారి ప్రమాదాలు జరిగిన సంఘటన స్థలాలకు శీఘ్రంగా చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఫోర్ వీలర్స్ వెళ్ళలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఈ మోటారు సైకిళ్ళును వినియోగించి, పోలీసు సిబ్బంది, అధికారులు త్వరగా చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడినప్పుడు, రోడ్డు ప్రమాదాల జరిగినప్పుడు, అత్యవసర సమాచారం, సేవలప్పుడు సత్వర చర్యలు చేపట్టడమే కాకుండా ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి కార్యాలయంలో సోషల్ మీడియా,సైబర్ సెల్, మినీ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించి, సైబర్ సెల్, ఐటి కోర్ టీం సిబ్బంది తో చర్చించి వారు నిర్వహించే విధులు గురుండి అడిగి తెలుసుకొని తగు సుచానలిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, పాలకొండ డిఎస్పీ రాంబాబు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బీ సిఐ రంఘునాధం, సి సి ఎస్ సిఐ అప్పారావు, సైబర్ సెల్ సిఐ శ్రీనివాస రావు, డిసిఆర్బి సిఐ ఆదాం, ఏఆర్ ఆర్ఐ లు నాయుడు,రాంబాబు, జిల్లా లోని సిఐలు,ఎస్సైలు, ఆర్ఎస్సైలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎన్ఎం కాలనీ, కుసుంగుడ్డివీధి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పార్వతీపురం, జులై 3, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలోని ఎస్ఎన్ఎం కాలనీ, కుసుం గుడ్డి వీధిలో 25 లక్షలతో చేపట్టనున్న రోడ్లు, కాలువలు నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. టిడిపి నాయకులు, అధికారులతో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం రోడ్లు, కాలువలు, తాగునీరు విద్యుత్తు వంటి మౌలిక వసతులు సమకూర్చడం తన ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే రోడ్లు, కాలువలు నిర్మాణంలో నాణ్యత పాటించి త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అప్పగించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశించారు. అనంతరం ప్రజల అభ్యర్థన మేరకు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యేకు ఎస్ఎన్ఎం కాలనీ, కుసుంగుడ్డివీధి సహా ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరీ పాలన తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జులై 3, మేజర్ న్యూస్:** మండలం లో ని లక్కవరపు కోట మేజర్ పంచాయతీలో గురువారం నిర్వహించిన సుపరి పాలన తొలి అడుగులో బాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలం లో నె రవేర్చిన హామీలను రానున్న కాలం లో అమలు చేయబోయే హామీలకు సంబంధించి కరపత్రాన్ని ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ గ్రామాన అబవృద్ధి ఏడాది లో ఎంతో జరిగింది .ఐదేళ్ల క్రితం రాష్ట్రంలో దురదృష్టకర పాలనను చూశామని... నేడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో జన రంజక పాలన చూస్తున్నమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రభుత్వం వడివడిగా అమలు చేస్తుందన్నారు.ఆగస్ట్ 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా అమలులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలిపారు..ముఖ్యంగా ఏడాది పాలనలో ఎల్.కోట మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అలాగే నియోజకవర్గంలో దాదాపు 135 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు...రానున్న నాలుగేళ్లలో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ,ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,పోలిపల్లి నాయుడు,సీనియర్ నాయకులు పెదబాబు, మాజీ ఎంపీటీసీ కొట్యాడ రాముడు, మాజీ సర్పంచ్ తలారి ప్రసాద్,తెలుగు యువత శ్రీనాథ్ రాజేష్,చప్ప దేముడు,ఎర్నాయుడు, మండల టిడిపి నాయకులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో 9 అడుగుల కాంస్య విగ్రహం ప్రారంభం



**నర్సీపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** క్షత్రియ సేవా సమితి నర్సీపట్నం వారి సహకారంతో, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా జూలై 4న, స్పీకర్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త జి వి. బంగారురాజు ( బంగారం ) తెలిపారు ఈ విగ్రహ ఆవిష్కరణకు మంత్రి కోల్లు రవీంద్ర , పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , అనకాపల్లి ఎంపీ సీఎం. రమేష్ ,విజయనగరం లోక్ సభ సభ్యులు, కలిశెట్టి అప్పల నాయుడు , జిల్లా కలక్టరు, విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం ప్రారంభోత్సవ ఏర్పాట్లను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం, జరగబోయే కార్యక్రమానికి సంబంధించిన పలు సూచనలు క్షత్రియ సేవా సమితి సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా క్షత్రియ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి ఆధ్వర్యంలో అల్లూరి విగ్రహం ఏర్పాటుతో పాటు పరిసరాల సుందరీకరణకు సుమారు 25 లక్షల వ్యయమైందని తెలిపారు. ఈ విగ్రహం స్థానంలో ఏర్పాటవడం వల్ల ఈ ప్రాంతమంతా నందనవనంగా మారిందని, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు అవకాశం తమ క్షత్రియ సేవా సమితికి లభించడం గర్వకారణమని జి వి బంగార్రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కృష్ణ ప్యాలెస్ బంగారం , డివిఎస్ సూర్యనారాయణ రాజు , జంప నాగేంద్ర రాజు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ మెకానిక్ డే సందర్భంగా స్పీకర్‌ను కలిసిన మెకానిక్‌లు



**నర్సీపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** జాతీయ మెకానిక్ డే సందర్భంగా రాష్ట్రంలోని, దేశవ్యాప్తంగా ఉన్న మెకానిక్‌లతో పాటు నర్సీపట్నం ప్రాంతంలోని మెకానిక్‌లకు శుభాకాంక్షలు తెలిపారు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం శ్రీ వరసిద్ధి వినాయక బైక్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నర్సీపట్నం లో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలోస్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నంలో సుమారు 150 మంది మెకానిక్‌లు ఉన్నారని, వారు శుభకార్యాలు మరియు సమావేశాలు నిర్వహించడానికి మినీ హాల్ అవసరమైందని పేర్కొంటూ స్పీకర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, మెకానిక్ వర్గం సమాజంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. అసోసియేషన్ అడిగిన స్థలాన్ని కేటాయించి, మినీ హాల్ నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ యాక రామకృష్ణ మాట్లాడుతూ, తాము వినతిపత్రం సమర్పించిన వెంటనే స్పందించి స్థలాన్ని కేటాయించిన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో సమ్మెద పాఠశాల భవనం

**– వర్షం వస్తే విద్యార్థులు బయటే**




**దేవరాపల్లి, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతలపూడి పంచాయతీ సమ్మెద ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే పాఠశాల భవనం అంతా కారిపోతుంది. దీంతో ఇక్కడ విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా విద్యార్థులను ఉపాధ్యాయులు ఒక మూలకి కూర్చోబెట్టి పాఠాలు చెప్పే దుస్థితి నెలకొంది. ఈ పాఠశాలకు మరుగుదొడ్లు, వంట షెడ్డు సదుపాయం కూడా లేదు. పాఠశాల భవనం ప్రమాదంలో ఉన్న ఎవరూ పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్కూల్ కమిటీ చైర్మన్ కొమ్ము శివ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం



**కశింకోట, జూలై 3, మేజర్‌న్యూస్:** కశింకోట రాజీవ్ గాంధీ ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వా విద్యార్థికి కృత్రిమ కాలు ఏర్పాటుకు కాలేజీ ద్వారా గురువారం కళాశాల ప్రిన్సిపల్ ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉమాశంకర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన కళాశాల పూర్వ విద్యార్థి పి. వినోద్ కుమారకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయవలసి వచ్చింది. అతని సమస్య తెలుసుకున్న కళాశాల విద్యార్థులు 72 వేల రూపాయలు, కళాశాల సిబ్బంది 11 వేలు, కళాశాల ప్రిన్సిపల్ ఉమాశంకర్ తన సొంత నిధులు 25 వేల రూపాయలు జతపరిచి మొత్తం1 లక్ష 8 వేల రూపాయలు వినోద్ కుమార్ కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉద్దేశించి మనోధైర్యంగా ఉండాలని ఎప్పటికీ కళాశాల వినోద్ కుమార్ కు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అందుకు వినోద్ కుమార్ పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**నర్సీపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పెద్దబొడ్డేపల్లి . బలిఘట్టం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం 11 కె.వి. ఎస్సార్ స్టీల్స్ మరియు 11 కెవి బలిఘట్టం ఫిడర్ పరిధిలో ఉన్న శ్రీరాంనగర్ కోలని,ఇందిరా కోలనీ, రామారావు కోలనీ,బిసి కోలనీ, ఏ ఎస్ ఆర్ నగర్, పాతలక్ష్మీపురం,రామలక్ష్మీపురం బలిఘట్టం,బైయపురెడ్డిపాలెం ప్రాంతంలో తేది 04-07-2025 (శుక్రవారం) ఉదయం 08:00గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది అని తెలిపారు. విద్యుత్తు లైనులకు ఆటంకంగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగించే పని ఉండడం వలన విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## పరవాడపాలెంలో చెత్త సేకరణ కార్యక్రమం



**కశింకోట, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలోని పరవాడపాలెం గ్రామంలో గురువారం ఉదయం చెత్త సేకరణ కార్యక్రమం కశింకోట ఎంపీడీవో వివి రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఐ వి ఆర్ ఎస్ విలేజ్ ఇంటింటికి చెత్త సేకరణ కార్య క్రమం లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సమక్షంలో, పారిశుద్ధ్య కార్మికుల చేత చెత్త సేకరణ కార్య క్రమం ఎన్టీఆర్ కాలనీ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణ మూర్తి,సర్పం చ్ బలిజి ముసిలి నాయుడు, ఉప సర్పంచ్ గొంతిని ఈశ్వర్ రావు వార్డు మెంబర్లు,కూటమి నాయకులు, సెక్రటరీ విజయ కుమారి ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాటర్ ట్యాంక్ పరిశీలించి ప్రతీ 15 రోజులు ఒక సారి క్లీనింగ్ చేపట్టాలని సెక్రటరీ ని ఎంపీడీవో రవికుమార్ ఆదేశించారు.

## హోల్ సేల్ మార్కెట్‌కు కనీస సౌకర్యాలు కల్పించాలి

**– జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ**



**దేవరాపల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** స్థానిక హోల్ సేల్ కూరగాయల మార్కెట్ (రైతు బజార్)కు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె.వి రమణ డిమాండ్ చేశారు. 100 ఏళ్ళు చరిత్ర ఉన్న ఈ మార్కెట్ కు ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంచి పేరు ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. దేవరాపల్లి వంకాయలకు ఇతర రాష్ట్రాలలో కూడా మంచి పేరు ఉందన్నారు. దేవరాపల్లి మండలమే కాక వేపాడ, అనంతగిరి మండలాల నుండి రైతులు పండించిన కూరగాయలను ఈ మార్కెట్ కు తీసుకుని వచ్చి అమ్ముకుంటారని ఈ మార్కెట్ వలన దేవరాపల్లి గ్రామపంచాయతీకి ప్రతి ఏడాది ఆశీల రూపంలో లక్షల ఆదాయం వస్తుందని కానీ పంచాయతీ పాలకవర్గం ఈ మార్కెట్ కు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. అటువంటప్పుడు రైతుల నుంచి ఆశీలు రూపంలో లక్షల రూపాయలు వసూలు చేయడం దేనికని రమణ ప్రశ్నించారు. ఈ మార్కెట్ కు వస్తున్న రైతులు వర్షానికి తడుస్తూ ఎండకి ఎండుతూ మార్కెట్లో చాలా ఇబ్బందులు పడుతున్నారని మార్కెట్ దగ్గర కనీసం తాగడానికి మంచినీరు కానీ, వర్షానికి తడవకుండా ఉండటానికి రేకులు షెడ్లు కానీ ఏర్పాటు చేయలేని దుర్భరమైన స్థితిలో పంచాయతీ అధికారులు, పంచాయతీ పాలకవర్గం ఉండడం అత్యంత దారుణమన్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి దేవరాపల్లి హోల్ సేల్ మార్కెట్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామని కె.వి రమణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైకాపా మండల జనరల్ సెక్రటరీగా పొన్నాడ రాము



**ఆమదాలవలస, జూలై 3, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస మండల జనరల్ సెక్రటరీగా వంజంగిపేట గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నాడ రాము నియామకం య్యారు. ఆముదాలవలస మండల పార్టీ కమిటీని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి కేంద్ర కార్యాలయం నుంచి ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో వంజంగిపేట (గట్టుముడిపేట) గ్రామానికి చెందిన ఉన్నాడా రాము నియామకం పొందారు. కమిటీలో జనరల్ సెక్రటరీ పదవికి ఎంపిక చేసినందుకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ కు ధన్యవాదములు తెలియజేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఈయన ఎంపిక పట్ల గ్రామస్తులు, మండలంలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలియజేశారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం



**ఆమదాలవలస, జూలై 3, మేజర్‌న్యూస్:** సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు అన్నారు. ఆమదాలవలస మండలం పొన్నాంపేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామ స్థాయి జన సురక్ష ఫైనాన్షియల్ ఇన్ క్లూజన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 1నుంచి సెప్టెంబర్ 30 వరకు జరుగు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు కోసం ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సైబర్ మోసల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. అటల్ పెన్షన్ యోజన పథకం18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉన్న వ్యక్తులు కొంత నగదును బ్యాంకుల్లో దాచుకున్నట్లయితే వృద్ధాప్యంలో బ్యాంకుల ద్వారా 60 సంవత్సరాలు పైబడిన వ్యక్తులకు పెన్షన్ రూ. 1000 నుండి 5000 వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ ల కోసం బ్యాంక్ ఇంటిగ్రేడ్ అంబుడ్స్ మాన్ టోల్ ఫ్రీ నెంబర్14448 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎటిఎం కార్డ్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. బ్యాంకుల వద్ద ఇబ్బందులు పడకుండా సులువుగా నగదును ఏటిఎం ద్వారా డ్రా చేసుకోవచ్చునని తెలియజేశారు. ఏటీఎం నుంచి నగదు విత్ డ్రా చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఖాతాదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస యూనియన్ బ్యాంకు మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ కె.ఉమశంకర్, ఆమదాలవలస వెలుగు ఏపీఎం నారాయణరావు, జిల్లా లీడ్ బ్యాంకు ఎఫ్ ఎల్ సి సువ్వారి రవి బాబు, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సిహెచ్.వెంకటేష్, పొన్నంపేట సీఏం గాయత్రి, సిఎఫ్ఎల్ సిబ్బంది బొడ్డేపల్లి చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ నమోదుకు అవకాశం




**ఆమదాలవలస, జూలై 3, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు గురువారం ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన రైతులు తమ భూమి పత్రాలను సంబంధిత రైతు సేవా కేంద్రంలో అందజేసి, గ్రీవెన్స్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతులు, వివిధ కారణాలతో అర్హత కోల్పోయిన రైతులు ఈ పథకానికి అర్హత పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకానికి అర్హత పొందిన రైతుల జాబితా ఇటీవల రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. పథకానికి అర్హత కలిగిన రైతులు ఈ జాబితాలో పేరు లేకుంటే వెంటనే దరఖాస్తులు అందజేయాలని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు.

## ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్లు ప్రారంభం



**రణస్థలం, జూలై 4, మేజర్‌న్యూస్:** విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గురువారం పంచాయతీరాజ్ శాఖ - గ్రామీణ అభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ఎచ్చెర్ల నియోజకవర్గం అల్లివలస గ్రామంలో సుమారు 15 లక్షలు అంచనా విలువ కలిగిన సిమెంట్ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావుతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లివలస గ్రామ ప్రజలు, రణస్థలం మండల పార్టీ అధ్యక్షులు, ఎచ్చెర్ల నియోజకవర్గం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### - అధికారులకు ఆదేశించిన అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూలై 3, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధప్రాంతాలను ప్రజలు వచ్చి వినత పత్రం అందజేశారు. పలుగ్రామాల్లో అసంపూర్తిగా నిలిపోయిన అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వితంతు పింఛన్లు నిలిపివేసిందని వాటిని మంజూరుకు కృషి చేయాలని వినత పత్రం అందజేశారు. ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వితంతు పింఛన్లు అందిస్తామని మంత్రి తెలిపారు. మాజీ శాసన మండలి సభ్యులు పి.విశ్వప్రసాద్, చౌదరిబాబ్జీతో నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ప్లాస్టిక్ కాలుష్యాన్ని" అరికడదాం

### - ప్లాస్టిక్ వద్దు, జూట్ సంచులే ముద్దు

### - లయన్ డా. పైడి సింధూర




**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** "ప్లాస్టిక్ కాలుష్యాన్ని" మనమంతా కలసి అరికడదామని, ప్లాస్టిక్ వద్దు, జూట్ సంచులే ముద్దని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డా. పైడి. సింధూర గురువారం తెలిపారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక సింధూర హాస్పటల్ ఆవరణతో పాటు, డే అండ్ నైట్ కూడలిలో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే హానిపై అవగాహన కల్పిస్తూ జూట్ సంచులను అందించి మాట్లాడుతూ ప్లాస్టిక్‌లో ఎక్కువ భాగం సింగిల్-యూజ్ ప్లాస్టిక్ ను ప్రజలు వినియోగిస్తున్నారని, భూమి, నదులు, సముద్రాల్లోకి చేరి పర్యావరణాన్ని కలుషితం చేస్తుందన్నారు. ప్లాస్టిక్ తో భయంకరమైన అనేకరోగాలను కోరి తెచ్చుకుంటున్నామని, పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు, సామాజిక సంస్థలు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తే కొంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించగలమని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలను చేపడతామన్నారు. ప్రజలు తమ రోజువారీ జీవితంలో సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌ను తగ్గించి, పునర్వినియోగ పదార్థాలను ఉపయోగించి, పర్యావరణాన్ని రక్షించడానికి మనమంతా కలసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. లయన్స్ జిల్లా చైర్మన్ పొన్నాడ.రవి కుమార్, ఉపాధ్యక్షులు బోగెల.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులకు బదులు, జనపనార గుడ్డ సంచులను వినియోగించాలని, వీటికి భూమిలో కరిగిపోయే గుణం చాలా ఎక్కువని, కనుక హానికారకం కాదని, రీసైక్లింగ్ పద్ధతిలో కొత్త వస్తువులు కూడా తయారు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి టెక్కం. రామ్ గోపాల్, కోశాధికారి బరాటం. కృష్ణ చైతన్య, వైస్ ప్రెసిడెంట్ ఉర్లం.శివతేజ పట్నాయక్, సభ్యులు పొడుగు. చరణ్, సింధూర హాస్పిటల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెలవులు పాత పద్ధతిలోనే పాఠశాల యూనిట్ గానే ఉండాలి



**శ్రీకాకుళం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఐచ్చిక సెలవులు అనేవి క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించినవి అని సంవత్సరం మధ్యలో పాఠశాల యూనిట్ గా ఉండాల్సిన ఐచ్చిక సెలవులపై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏకపక్షంగా మౌఖిక ఆదేశాలతో రద్దుచేసి వ్యక్తిగతంగా ఉపయోగించుకోమనడం సరికాదని అటువైపు ప్రభుత్వంతోను ఇటు ఉపాధ్యాయ సంఘాలతోనూ చర్చించకుండానే ఈ మధ్య పరిపాటిగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉన్నతాధికారులు నిర్ణయాన్ని తప్పుపట్టారు. 20 మంది ఉపాధ్యాయులు ఉన్న ఒక ఉన్నత పాఠశాలలో ఒకేసారి వ్యక్తిగతంగా వాడుకున్న సందర్భంలో పదిమంది ఒకేసారి సెలవు వినియోగించుకోగలరా? ఏకోపాధ్యాయుడు అసలు ఐచ్చిక సెలవులను వినియోగించుకోగలరా? ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఇప్పటికి 6రోజులు శెలవులు ఉన్నాయి వాటిని ఇద్దరూ 5లు ఎలా ఉపయోగించుకోగలరు అని అధికారులను ప్రశ్నించారు. సాధారణంగా వచ్చే పండగ దినాల్లోనే ఐచ్చిక శెలవులు ఇస్తుంటారు మరి ఈ పండగ దినాలతో విద్యార్థులకు సంబంధం లేదా? రాష్ట్రంలో 40% బదులు ఏకోపాధ్యాయులతోనే నడుస్తున్నాయి అటువంటి సందర్భంలో ఒకేసారి వ్యక్తిగతంగా వాడుకోవడం సాధ్యమయ్యే పని కాదని అధికారులు ఈ విషయంలో పునరాలోచించి మునుపటి లాగే ఒకేసారి పాత పద్ధతిలోనే వాడుకునేలా అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## హైడ్రోపవర్ ప్లాంట్ అనుమతితో రైవాడకు ముప్పు

**- జీవో 51 రద్దు చేయాలని దేవరాపల్లిలో ఆందోళన**

**- జీవో ప్రతులను దగ్ధం చేసిన సిపిఎం కార్యకర్తలు**




**దేవరాపల్లి, జులై 3, మేజర్‌న్యూస్:** హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంతో రైవాడ జలాశయానికి ముప్పు పొంచి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న పేర్కొన్నారు. సిపిఎం అద్వర్యంలో గురువారం దేవరాపల్లిలో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీని తగలబెట్టారు. అనంతరం వారు మాట్లాడారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో అత్యంత కీలకమైన రైవాడ ప్రాజెక్టు ఒకప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోరకు ఉపయోగపడిందన్నారు. ఇప్పుడు విశాఖపట్నంలో ఐదున్నర లక్షలు మందికి త్రాగునీటి అవసరాలు తీరుస్తుందన్నారు. దీంతో పాటు దేవరాపల్లి, కోటపాడు, చోడవరం, మునగపాక, యలమంచిలి, రాంబిల్లి వరకు వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. అటువంటి ప్రాజెక్టు క్యాచ్ మెంట్ ఏరియా పరిధిలోని పెదకోట తముటపు గెడ్డ వద్ద 1800 మెగవాట్లు, ఇటు చింతలపూడి పంచాయతీ పరిధిలో శారదా నదిపై 900 మెగావాట్లుకు అదాని హైడ్రోపవర్ ప్లాంట్లు నిర్మాణానికి జీవో నెంబర్ 51 ని విడుదల చేసిందన్నారు. భవిష్యత్ లో రైవాడ ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారబో తుందన్నారు. అదాని ప్రాజెక్టుల నిర్మాణాల కోసం ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ల గొట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేయడం దారుణ మన్నారు. దీన్ని ఒక ప్రక్కనుండి గిరిజనులు ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి కోసం ఇచ్చిన జీవో నెంబర్ 51 ను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.టి దోర, కర్రి సన్యాసినాయుడు, వేచలపు దొంగబాబు, జానా సన్నిబాబు, జె. ఈశ్వరావు, జన్ని దేముడు, జె. పోతురాజు, గూట్లు దేముడు, జె. దేముడు, బి. నాగేశ్వరరావు, రామాక్రిష్ణ, టి. శంకర్, సిహెచ్ చిన దేముడు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై ప్రభుత్వం ఐవి ఆర్ఎస్ ద్వారా సర్వే

**డిప్యూటీ ఎండిఓ స్వామి**



**రావికమతం, జులై 3, మేజర్‌న్యూస్:** ఈ వర్షాకాలంలో పారిశుధ్య పనులపై అన్ని గ్రామపంచాయతీలో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రభుత్వం సర్వే చేస్తుందని డిప్యూటీ ఎండిఓ స్వామి తెలిపారు. గురువారం ఆయన రావికమతం, గుడ్డిప, తట్టబంద పంచాయతీలలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతూ పంచాయతీలలో రోజు వారి పారిశుధ్య పనులు ఐ వి ఆర్ ఎస్ సర్వే ద్వారా ప్రభుత్వం తెలుసుకుంటుందన్నారు. ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిన పంచాయతీల సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు కూడ జారీ చేసిందనీ తెలిపారు . ఈ కారణంగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందిచే గ్రామాలలో చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించడం, త్రాగునీటి వనరులు క్లోరినేషన్ చేయించడం, డ్రైనేజీలలో దోమలు నివారణకు మెదిలియన్ ద్రావణం స్ప్రే చేయించాలని సూచించారు. ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతున్న రావికమతం హై స్కూల్ ఎదురుగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను రహదారికి దూరంగా తరలించారు. దీనికి అడ్డంగా గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణమోహనకు ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి అన్నారు. నగరంలోని 38వ వార్డులో గురువారం జరిగిన తొలి అడుగు కార్యక్రమానికి టిడిపి దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ సీతం రాజు సుధాకర్ తో కలిసి హాజరయ్యారు. పార్టీ శ్రేణులతో కలిసి వార్డులో పర్యటించారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఈ సందర్భంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. అలాగే రానున్న కాలంలో ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. దారి పొడుగునా ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ గత విధ్వంస ప్రభుత్వ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను ప్రణాళిక బద్ధంగా గాడిలో పెడుతూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమము రెండు కల్లుగా కూటమి ప్రభుత్వం ప్రజా రంజిక పాలనను అందిస్తుంది అన్నారు. గతంలో 3000 రూపాయలు ఉన్న పెన్షన్స్ 4000 రూపాయలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అలాగే తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లుల బ్యాంకు అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతుందన్నారు. అలాగే ఏడాది పాలనలో తరలివస్తున్న కంపెనీలు, స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి నిధులు కేటాయింపు, రైల్వే జోన్ ఏర్పాటు వంటి పలు అభివృద్ధి అంశాలను ప్రజలకు వివరించారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన, చేపట్టనున్న సంక్షేమ అభివృద్ధి వివరించడమే కాకుండా, ప్రజా సమస్యలను కూడా తెలుసుకొని పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, వార్డ్ టిడిపి అధ్యక్షులు గోడి నరసింహచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి త్రినాధ రావు తో పాటు 38వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త రోడ్డు వద్ద నడకదారికి ప్రత్యమ్నాయ ఏర్పాటు

**38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహాచారి హామీ**



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ కొత్త రోడ్ జంక్షన్ వద్ద కల్వర్టు పనులు కారణంగా గత కొన్ని నెలలుగా వ్యాపారాలు లేకుండా పోయాయని బంగారం దుకాణం వర్తకులు స్థానిక కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహ చారి దృష్టికి తీసుకువెళ్లారు. కల్వర్టు పక్కన ఉన్న చిన్నపాటి నడకదారిని కూడా తొలగించడానికి గురువారం సన్నాహాలు చేయడంతో బంగారు దుకాణ వర్తకులు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలంటూ కార్పొరేటర్ మొరపెట్టుకున్నారు. దీంతో వారు కల్వర్టు ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు కల్వర్టు నిర్మాణ ప్రదేశంలో తాత్కాలికంగా రహదారిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ తో మాట్లాడారు. దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ శుక్రవారం వచ్చి కల్వర్టు పరిశీలించి తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. కాగా పిలిచిన వెంటనే వచ్చి అధికారులతో మాట్లాడినందుకు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహచారికి పసిడి దుకాణ వర్తకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎం వీ వీ ఎస్ మూర్తి జయంతి సందర్భంగా పుస్తకాలు పంపిణీ



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని తల్లిదండ్రులకు,గురువులకు,తాము చదువుకున్న విద్యా సంస్థలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ట్రస్టు కోశాధికారి విల్లూరి తిరుమల దేవి అన్నారు . జీవీఎంసీ 33 వ వార్డులో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ దివంగత నేత ఎంవివిఎస్ మూర్తి జయంతి పురస్కరించుకొని గురువారం అల్లిపురం మోడల్ స్కూల్, సిబిఎం హైస్కూల్, అల్లిపురం న్యూ మోడల్ స్కూల్ లో విద్యనభ్యసిస్తున్న సుమారు 300 విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్స్,రబ్బర్సు,షాప్నర్లు,స్కేళ్లు,బిస్కెట్ ప్యాకెట్లు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న విద్యార్థి విద్యార్థులు ఐపీఎస్, ఐఏఎస్ గా ఎదిగారన్నారు.అనేక సేవా కార్యక్రమాలుచేపడుతున్న విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. తన తల్లి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విల్లూరి చక్రవర్తి దంపతులను అభినందించారు. విశాఖ టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ,ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులని, తాను కూడా ప్రేమ సమాజం స్కూల్లో చదువుకొని న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగానన్నారు.2003వ సంవత్సరంలో అప్పటి మాజీ ఎంపీ ఎంవివిఎస్ మూర్తికి చెప్పగా 12 లక్షల రూపాయల పార్లమెంట్ నిధులతో ఈ స్కూలుకి మొదటి ఫ్లోర్ వేయించారని ,ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం ఆనంద ,అల్లిపురం న్యూ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ కనకరాజు, 33వ అధ్యక్షుడు బంటుపల్లి సూర్యనారాయణ, వార్డు బూత్ ప్రెసిడెంట్లు పొట్నూరు మీనాక్షి,సింగంపల్లి మాధవి,ఎల్ కనకదుర్గ,గంద సత్య, కంఠం శెట్టి భాగ్యలక్ష్మి,గుడ్ల సుగుణ ,బాబి,ఎం ధనలక్ష్మి, కొల్లి శ్రీను,బిసెట్టి శ్రీనివాసు,కోరుభిల్లి శ్యాము,స్కూలు ఉపాధ్యాయులు,స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య



**ఆరిలోవ, జులై 3, మేజర్‌న్యూస్:** ఆరిలోవ దుర్గా బజార్‌లోఓ యువకుడు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హెడ్ కానిస్టేబుల్ ఎం రమణ తెలిపిన వివరాలు ప్రకారం. యలమంచిలి సురేంద్ర(24) అనే యువకుడు గత కొంతకాలంగా మధ్యానికి బానిసై పనికి వెళ్లక రోడ్లపై తిరుగుతూ మద్యం సేవించేవాడని, ఈ క్రమంలో బుధవారం రాత్రి త్రాగి వచ్చిన కొడుకును తల్లి పూర్ణ మందలించడంతో మనస్థాపం చెంది తల్లికి నూడిల్స్ తెమ్మని చెప్పి ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. ఈ కేసు సిఐ హెచ్. మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లింగాలవలసలో "నేను బడికి పోతా" ర్యాలీ




**జలుమూరు, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి గురువారము గ్రామ వీధుల్లో నేను బడికి పోతా ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గురువిల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్ ఎస్ ఏ శ్రీకాకుళం ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పాఠశాల కోఆర్డినేటర్ కింజరాపు రామకృష్ణ ఎన్రోల్మెంట్ డ్రైవ్ ర్యాలీ ప్రధాన పాత్ర పోషించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి మండల పార్టీ అధ్యక్షులుగా నూక రాజు



**ఆమదాలవలస, జూలై 3, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుగా కనుగులవలస గ్రామానికి చెందిన నూక రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమదాలవలస పట్టణంలో ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం ఈ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎన్నికైన రాజుకు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. టిడిపి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులుగా ఎన్నికైన రాజు తెలియజేశారు. అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే రవికుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ టూ వీలర్స్ మెకానిక్స్ డే..




**నరసన్నపేట, జూలై 3, మేజర్‌న్యూస్:** ప్రపంచ టూ వీలర్ మెకానిక్స్ డే సందర్భంగా నరసన్నపేటలోని ఓం ది నరసన్నపేట టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అధ్యక్షులు కుప్పిలి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో టు వీలర్ బైక్ మెకానిక్స్ అందరూ పాల్గొన్నారు. సమావేశమై పలు సమస్యలపై చర్చలు కొనసాగించారు.

## ఊడికలపాడులో 2వేలు మందికి అన్నదానం



**కోటబొమ్మాళి, జూలై 3, మేజర్‌న్యూస్:** మండలం ఊడికలపాడు గ్రామ కొత్తమ్మతల్లి ఆలయంలో అషాడమాసం పురస్కరించుకొని గురువారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకమ పూజలు నిర్వహించారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని రైతులు అమ్మవారికి మూర్రాటలతో చల్లధనం చేశారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలనుంచి కొత్తమ్మతల్లి కోలాట బృందం వారి ఆర్థిక సహాయంతో సుమారు 2వేలు మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కలుపు నివారణ పద్దతులు పాటించాలి



**కోటబొమ్మాళి, జూలై 3, మేజర్‌న్యూస్:** వరి సాగులో కలుపు నివారణ పద్దతులు పాటించాలని స్థానిక వ్యవసాయ శాఖాధికారి ఎస్. గోవిందరావు అన్నారు. గురువారం మండలంలో గల విశ్వనాధపురం సచివాలయంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటకంటే ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ పామ్, అంతర పంటగా కొకొాయి పంటలు వేసుకోవాలని రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పిచారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## సుపరి పాలనలో తొలిఅడుగు



**కొత్తూరు, జులై 3, మేజర్‌న్యూస్:** సమస్యలు పరిష్కారానికే సుపరిపాలనలో ఏడాది కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. కూటమి పార్టీలు ఎన్నికలు లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటి కి వెళ్లి ప్రజల సమస్యలు తెలుకొంటున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు దశల వారిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనుకోని సంఘటన చోటు చేసుకొంది. ఇంటి బిల్లులు చేయిస్తామని, హౌసింగ్ అధికారులు మామ్ముళ్లు ఇవ్వాలని కొంతమంది దేశం కార్యకర్తలు తమ దగ్గర సొమ్ములు వసూలు చేశారని , అయినా ఇంతవరకు బిల్లులు కాలేదని సమావేశంలో పాత లబ్ధిదారుడు ఎమ్మెల్యే గోవిందరావుకు పిర్యాదు చేశారు. ఈ సంఘటన పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గన్ మేన్ పిలిచి పిర్యాదు దారునకు పిలిచి ఎమ్మెల్యే తన సొంత సొమ్ము ఇచ్చారు. ఇటువంటి సంఘటన ఎన్నడూ జరగ కూడదని దేశం నాయకులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు దేశం నేతలు పాల్గొన్నారు.

## వెలుగు పనితీరుపై పిడి అసంతృప్తి

### పద్ధతులు మార్చుకో నాట్లైతే చర్యలు తప్పవు



**కొత్తూరు, జులై 3, మేజర్‌న్యూస్:** మండలంలో వెలుగు కార్యక్రమాలు అమలు పై జిల్లా గ్రామీనాభివృద్ధి ప్రాజక్టు డైరక్టర్ కిరణ్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెలుగు సిబ్బంది,సిసిలు , వి ఓ ఏ లు పనితీరు పై వెలుగు కార్యాలయం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో వెలుగు పనితీరు జిల్లాలో అన్ని మండలాలు కంటె వెనుక బడి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడం లో మండల వెలుగు వెనుక బడి ఉందని అన్నారు.మహిళా సంఘంలో సభ్యులు గా ఉన్న సభ్యులను లక్షాధికారులను చేసి మంచి పారిశ్రామిక వేత్తల గా తీర్చి దిద్దాల న్న ప్రభుత్వ ఆశయం దిశగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోని వారిపై చర్యలు తప్పవని అన్నారు. వెలుగు కార్యాలయం లో భారీ ఆర్థిక అక్రమాలు జరిగాయని ఇంతకు ముందు పనిచేసిన వారు రికార్డులు అప్పగించ లేదని ఆయన దృష్టికి మీడియా తీసుకొని రాగా వారిపై చర్యలు తీసుకొని పరిస్థితి చక్కదిద్దుతామన్నారు. భారీ ఎత్తున మహిళా సంఘాల నిధులు దుర్వినియోగం జరిగాయన్న ఆరోపణలు పై విచారణ జరిపి చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. సమీక్ష సమావేశంలో పి యం పైనాన్స్ రవి, ఏ పి డి సీతంపేట సన్యాసిరావు, ఏ పి యం లు లలిత , పార్వతి, లక్ష్మీ , యం యం యస్ అధ్యక్షురాలు రవ్వల జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలలో అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### :ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జులై 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం నగర్ కార్పొరేషన్ పరిధి బలగ 10 వార్డులలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. వార్డులలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు చింతల రామకృష్ణ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీర రమణయ్య , వార్డ్ ఇన్చార్జులు పట్టణ అధ్యక్షులు నాయకులు, రెడ్డి గిరిజ శంకర్ కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## "తోమా" బలిదాన దినముగా
# భారతీయ క్రైస్తవ దినోత్సవం



**చింతపల్లి, జూలై 3, మేజర్‌న్యూస్:** క్రైస్తవ్యం మతం కాదని, శాంతిని బోధించే మార్గమని పాస్టర్స్ ఫెలోషిప్ మండల కార్యదర్శి కాలేబు అన్నారు. క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన చెన్నై లోని మైలాపూర్ ప్రాంతంలో హత్య గావించబడ్డ అపోస్తలు డు పరిశుద్ధ తోమా ఆత్మ బలి దాన దినముగా ప్రతిఏటా జూలై మూడున జరుపుకునే భారతీయ క్రైస్తవ దినోత్స వాన్ని చింతపల్లిలో గురువారం క్రైస్తవులు ఘనంగా నిర్వహిం చారు. చింతపల్లి, జికే వీధి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో షారోన్ బృందం యు సి డబ్ల్యూ ఏ వారి సహకారంతో మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు హనుమాన్ కూడలి (టీ జంక్షన్)నుంచి పాత బస్టాం డ్ మీదుగా సంత మార్కెట్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలి వద్ద క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ క్రీస్తు శకం 52 లో ఏసుక్రీస్తు యొక్క 12 మంది శిష్యులలో ఒకరైన అపోస్తలుడు డిడిమస్ పరి శుద్ధుడైన తోమా దక్షిణ భారత దేశపు కేరళ రాష్ట్రంలోని మలబారు తీరానికి చేరి దేశా నికి క్రీస్తు సువార్తను మొట్ట మొదటిసారిగా తీసుకొని వచ్చి 7 సంఘము లను స్థాపించి, దేవుని పరిచర్యను ప్రారంభిం చినటువంటి అపోస్తలుడు పరిశుద్ధ తోమా క్రీస్తు శకం 72లో జూలై మూడవ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలోని మైలాపూర్ ప్రాంతం లో హత్య గావించబడ్డాడన్నా రు. ఆయన ఆత్మ బలిదానా న్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జూలై మూడున భార తీయ క్రైస్తవ దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు. ఇందులో భాగంగా గురువారం చింతపల్లి లో అన్ని సంఘాల క్రైస్తవులు కలిసి భారీ ర్యాలీ నిర్వ హించ డం జరిగింద న్నారు. క్రైస్తవ్యం మతం కాదని, శాంతిని బోధిం చే సన్మార్గమని అన్నారు. ఏసు క్రీస్తు శిష్యుడైన తోమా ఆత్మ బలిదానాన్ని పురస్క రించు కుని క్రైస్తవ్యం వ్యాప్తి కోసం ఆయన చేసిన పరిచ ర్యను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పేం దుకు క్రైస్తవ లోకం చేసే ప్రయ త్నమే భారతీయ క్రైస్తవ దినోత్సవ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గం లో పయనించాలని, శాంతి, సేవ, ప్రేమ కలిగి ఉండా లని సూచించారు. ఈసందర్భం గా స్థానిక ఏరియా ఆసుపత్రి లో వైద్యురాలు డాక్టర్ ప్రభావ తి తో కలిసి రోగులకు రొట్టెలు, పళ్ళు పంచారు. పారిశుధ్య కార్మికులు, పేదలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో దైవజనులు పాస్టర్ లు సోమరాజు, ఈనాక్. జాన్, తిమోతి, జ్యోతి రాజ్, అప్పల రాజు. బెనర్జీ, జేమ్స్, పాస్టర్స్ ఫెలోషిప్ మరియు షారోన్ బృందం, యు సి డబ్ల్యు ఏ సభ్యులు, అధిక సంఖ్యలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల బకాయిలు చెల్లించండి

### మన్య సీమ కళాజాత అధ్యక్షులు అప్పలరాజు



**దుంబ్రిగుడ, జూలై 3,మేజర్‌న్యూస్:** గత 2018 సంవత్సరంలో జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలకు కళాజాత ద్వారా ప్రదర్శించిన బకాయి సొమ్మును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే చెల్లించాలని మన్య సీమ కళాజాత బృందం అధ్యక్షులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ తరపున అనేక మారుమూల గ్రామాల పంచాయతీల్లో జన్మభూమి, గ్రామదర్శిని వంటి కార్యక్రమాలు కళారూపంలో గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన బకాయి సొమ్ము ఇప్పటివరకు చెల్లించకపోవడంతో కళాకారులు అంత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని చెప్పారు. కలని నమ్ముకుని జీవనం సాగిస్తున్న కళాకారులకు ఇప్పటివరకు బకాయి సొమ్ములు చెల్లించకపోవడం తీవ్ర విచారకరం అన్నారు. 2018 సంవత్సరంలో అనేకమంది కళాకారులు అప్పులు చేసి అనేక గ్రామాల్లో కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగిందన్నారు. బకాయి సొమ్ము కోసం కొంతమంది కళాకారులు పోరాడి అలసిపోయి జీవనం సాగించలేక అప్పులు పాలై మృతి చెందారని కూడా చెప్పారు. కళాకారుల బాధాకరమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాకారుల బకాయి సొమ్మును అందించాలని ఆయన కోరారు.

## పాసింజర్ రైలులో పోలీసుల తనిఖీలు



**అరకులోయ, జూలై 3, మేజర్‌న్యూస్:** గంజాయి కట్టడిలో భాగంగా పాసింజర్ రైలులో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు.అరకులోయ నుంచి విశాఖపట్నంకు వెళ్లే పాసింజర్ రైలులో డాగ్ స్క్వాడ్ తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,పాడేరు డి.ఎస్.పి షేక్ షాహాబాజ్ అహ్మద్,అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు తమ పోలీసు సిబ్బందితో కలిసి డాగ్ స్క్వాడ్ సహకారంతో రైలులో సోదాలు నిర్వహించారు.గంజాయి అక్రమ రవాణా,సాగును నియంత్రించే ఉద్దేశంతో తనిఖీ లు నిర్వహిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.రైళ్లు, వాహనాల ద్వారా గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు విలువ తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. గంజాయి జోలికి పోవద్దు, ఖైదీలుగా మారవద్దంటూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయడంతో పాటు తనిఖీలను వేగవంతం చేశామని, అదేవిధంగా గంజాయి నిరోధానికి బృహత్తర కార్యచరణ ప్రణాళికను రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు చెబుతున్నారు.గంజాయి సాగు,అక్రమ రవాణాదారుల వివరాలు తెలిసిన వారు సమాచారం అందించి సహకరించాలని,సమాచారం అందించే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని పోలీసులు పేర్కొన్నారు.

## ఎం ఆర్ ఐ గా శంకరరావు బాధ్యతల స్వీకరణ



**అరకులోయ, జూలై 3, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఎం.ఆర్.ఐ) గా పట్టాసి. శంకరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ లో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసిన ఆయన సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా నియమితులయ్యారు.జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన నేరుగా ఇక్కడకు వచ్చి స్థానిక తహసిల్దార్ ఎం.వి.వి.ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి తహసిల్దార్ సూచనల మేరకు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన పట్టాసి.శంకర్రావును మండల రెవెన్యూ సిబ్బంది,పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధి పట్టాసి.చలపతిరావు, పలువురు గిరిజన ప్రజాప్రతినిధులు అభినందించారు.

## సి.ఆర్.ఐ సోలార్‌కి బహుళ రాష్ట్రాల ఆర్డర్లు

**విశాఖపట్నం, జూల్కె 3, మేజర్‌న్యూస్:** సిఆర్ఐ పంప్స్ యొక్క ఒక విభాగం మరియు పునరుత్పాదక ఇంధన ఆధారిత నీటి పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న సిఆర్ఐ సోలార్, 6,894 సౌర పంపింగ్ సిస్టమ్ సరఫరా, వ్యవస్థాపన మరియు నెలకొల్పడం కోసం మహారాష్ట్ర ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ , హర్యానా రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు పంజాబ్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ నుండి గణనీయమైన ఆర్డర్లను సంపాదించింది. వీటి మొత్తం విలువ రూ. 210 కోట్లుగా ఉంది. ప్రతిష్టాత్మకమైన ఈ ఆర్డర్లు భారతదేశ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలలో సుస్థిరమైన నీటిపారుదల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి ఒక సంఘటితమైన ప్రయత్నాన్ని సూచిస్తున్నాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పునరుత్పాదక ఇంధన మరియు వ్యవసాయ ఉత్పాదకత లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి చేయూత ఇవ్వడంలో సిఆర్ఐ యొక్క పెరుగుతున్న పాత్రను ఈ నిమగ్నతలు నొక్కి చెబుతున్నాయి అని సిఆర్ఐ సోలార్ సంస్థ ప్రతినిధి చెప్పారు.

## చంద్రబాబు శవరాజకీయాలు చేయడం మానుకోవాలి

: వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి
- సింగయ్య మరణంపైన చంద్రబాబు విషం కక్కుతున్నాడు
- చనిపోయిన వ్యక్తి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడటం తగదు
- సింగయ్య భార్య అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి



**విశాఖపట్నం, జూల్కె 3, మేజర్‌న్యూస్:** స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు శవరాజకీయాలతో దిగజారిపోతున్నారని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్‌రావు మండిపడ్డారు. విశాఖపట్నం వైయస్ఆర్‌సీపీ నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సత్తెనపల్లిలో చనిపోయిన దళితుడు సింగయ్యను కించపరిచేలా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దళితుల పట్ల చంద్రబాబుకు ఉన్న చులకనభావంకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని అన్నారు. కనీసం చనిపోయిన వారి పట్ల ఒక మనిషిగా చూపించాల్సిన గౌరవాన్ని కూడా చూపించలేని సంస్కారం చంద్రబాబు సొంతమని మండిపడ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే...డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా చంద్రబాబు సింగయ్య మృతిపై శవ రాజకీయాలు చేస్తున్నారు. ప్రతిపక్ష నేత వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో సింగయ్య అనే వైయస్సార్సీపీ కార్యకర్త ప్రమాదవశాత్తు మరణిస్తే దానిపై చంద్రబాబు కుట్రలకు తెర తీశారు. చనిపోయిన వ్యక్తిపట్ల కానీ, ఆ దళిత కుటుంబంపై గానీ కనీస సానుభూతి, గౌరవం లేకుండా చంద్రబాబు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. సింగయ్య మరణంపై ఆయన భార్య లూర్దు మేరీ అనుమానాలు వ్యక్తం చేస్తే ప్రభుత్వం సమాధానాలు చెప్పుకోలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోయింది. ప్రమాదం జరిగిన తర్వాత కూడా బాగానే మాట్లాడిన వ్యక్తి ఎలా మరణించాడని ప్రశ్నిస్తోంది. మంత్రి నారా లోకేష్ తన ఇంటికి మనుషులను పంపించి బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. ప్రమాదం విషయంలోనూ గుంటూరు ఎస్పీ రెండుసార్లు పరస్పర భిన్నమైన ప్రకటనలు చేశారు. వాటన్నింటికీ సమాధానం చెప్పుకోలేని చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కి తెరదీశారు. వైయస్ జగన్ ని నెల్లూరు పర్యటనకు వెళ్లనీయకుండా అనుమతుల పేరుతో ఇబ్బందులు సృష్టించారు.

**- ప్రతినెలా ఇచ్చే పింఛన్‌కు అంత పబ్లిసిటీనా?** నాడు వైయస్ జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తే, చంద్రబాబు ప్రతినెలా రూ. 4 వేల పింఛన్ ఇవ్వడం కోసం పబ్లిసిటీ పేరుతో రూ. కోట్లు ప్రజాధనం వృధా చేస్తున్నాడు. సూపర్ సిక్స్ హామీలన్నీ గాలికొదిలేయడంతో నెలకోసారి ఇచ్చే పింఛన్ పంపిణీకి మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి. ప్రభుత్వ వసతి గృహాల్లో బొద్దింకలతో భోజనం పెడుతున్నారు. సాక్షాత్తు హోంమంత్రి తినే అన్నంలోనే బొద్దింకలు కనిపించినా ఈ ప్రభుత్వంలో కదలిక రావడం లేదు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా వారిని ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. విద్య వైద్య రంగాలను నిర్వీర్యం చేశారు. కూటమి ఏడాది పాలనలోనే అన్ని వ్యవస్థలూ భ్రష్టుపట్టిపోయాయి. వైయస్ జగన్ పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తే ఓర్చుకోలేక వాటిని కూడా నిలేపేసిన దుర్మార్గ ప్రభుత్వానికి మహిళలనే బుద్ధిచెప్పే రోజులు త్వరలోనే రాబోతున్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర ఎస్.సి విభాగం ఉపాధ్యక్షులు రెయ్యి వెంకట రమణ , పార్టీ ముఖ్యనాయుకులు అల్లంపల్లి రాజ బాబు , పిలా వెంకట లక్ష్మి , ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ , కార్పొరేటర్లు శేశికల అనుబంధం విభాగం అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ , సనపల రవింద్ర భరత్ , పులగం కొండ రెడ్డి , లక్ష్మణ , జిల్లా అధికార ప్రతినిధి మల్లేశ్వరి, పార్టీ నాయుకులు శేఖర్ , సాగర్, సూర్య , మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



**మెలియాపుట్టి, జులై 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటూ వారి సంక్షేమం కోసం అహర్నిశలూ శ్రమిస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గురువారం మెలియాపుట్టి మండలంలోని జాడుపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధిం చిన అభివృద్ధిని వివరించారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధికశాతం హామీలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్థం లేని ఆరో పణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేశాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు, ఎంపీటీసీ కతంబాల సుజాత పైడిరాజు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలి



**మెలియాపుట్టి, జులై 3, మేజర్‌న్యూస్:** గొర్రెల ,మేకల పెంపకం దారులు నట్టల నివారణ మందులు మేకలకు, గొర్రెలకు వేయించాలని పాతపట్నం ,ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని పెద్దలక్ష్మి పురం గ్రామంలో జరుగుతున్న డి వార్మింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు . ఆయన మాట్లాడుతూ మెలియాపుట్టి ,పాతపట్నం మండలాల్లో 44 వేల జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం జూన్ 26 నుండి జూలై 10 వ తారీకు వరకు జరుగుతుందని ,ఈ పంపిణీ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది బృందాలుగా ఏర్పడి , డి వార్మింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ డి వార్మింగ్ మందుల వల్ల జీవాల బరువు పెరుగుతుందని, జీ వాల్లో మరణాల శాతం తగ్గుతుందని,గొర్రెలు మరియు మేకల పెంపకం దారులకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో పెద లక్ష్మీపురం పశువైద్యాధికారిని డాక్టర్ కే. మౌనిక, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సింహాచలం సిబ్బంది చిన్నాలు ,గణపతి ,పి. గణపతి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్‌లో అమలు..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**సారవకోట / నరసన్నపేట, జులై 3, మేజర్‌న్యూస్:** మాళువ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సారవకోట మండలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందనఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కు ఘనస్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు గత ప్రభుత్వ హయంలో రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి దూరంగా వున్నారు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలో రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో వున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో అధికారంలో రాగానే చెప్పిన విధంగా పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచి...ప్రతి నెల ఒకటో తారీఖు నాలుగు వేల రూపాయలు ఎన్డీయే కూటమి అందించటంతో పాటు సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో అమలు చేస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.సారవకోట మండలం ,మాళువ పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిగా చేపట్టినసంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బి.సి. సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ ,ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ ,సురవరపు తిరుపతిరావు, పొద్దిన రత్నాలు నాయుడు , గ్రామ నాయకులు మామిడి మోహనరావు, ఆనంద్, అప్పలనాయుడు నక్క రామరాజు , సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ పాలన తొలి అడుగు 4.1 - పాంప్లెట్ ఆవిష్కరణ



**గాజువాక, జులై 3, మేజర్‌న్యూస్:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రక్రియలో భాగంగా గురువారం గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకుడు ఎం వి.వి చౌదరి, గాజువాక టిడిపి నాయకులు పల్లా రమణ ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. క్లస్టర్ ఇంచార్జ్ లు, పోలింగ్ బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇన్చార్జిలు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు సర్వ సిద్ధి అనంతలక్ష్మి, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రతన్ కాంత్, 75 అధ్యక్షులు నమ్మి అప్పారావు, 73 వార్డు క్లస్టర్ ఇంచార్జ బలగ బాలు నాయుడు, అధ్యక్షులు సింగూరు అనంత్, 71వ అధ్యక్షులు ఎం.ఎన్ నాయుడు, 68వ అధ్యక్షులు గండికోట తాతారావు, 76వ అధ్యక్షులు బాసెట్టి అప్పారావు,74 వార్డ్ క్లస్టర్ ఇంచార్జ దువ్వి శ్రీనివాసు, అప్పలరాజు మరియు పోలవరపు జ్యోతి, వేప గంధం శ్రీ ప్రియ, పంచదార ఉగ్రం, వియ్యపు వెంకన్న, సుదర్శన్ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశాం



**టెక్కలి, జులై 3, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని గురువారం టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం చాకిపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొ న్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకాలను అందించామని ప్రజలకు తెలిపారు. అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నామని, ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి కూడా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇంటింటికి సంక్షేమం, వాడవాడల అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశాం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లను సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని, రూ.4 వేలు వృద్ధాప్య , వితంతు పింఛన్లు అందిస్తున్నామని, రూ. 6 వేలు దివ్యాంగ పంఛన్లు, రూ.10 వేలు డయాలసిస్ రోగులకు అందిస్తున్నామని, మంచానికే పరిమితమైన వారికి రూ. 15 కూటమి ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేయడం జరుగతుందని అన్నారు. మానవత్వం లేని వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదు మానవత్వం లేని వ్యక్తి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టెక్కలి నియోజకవర్గం చాకిపల్లిలో నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ. 3,200 కోట్ల రూపాయలు మద్యంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. భూ సర్వే పేరుతో రాష్ట్రంలో భూ సమస్యలు సృష్టించారని, వాటన్నింటినీ పరిష్కారం చేస్తామని చెప్పారు . అదేవిధంగా 3 లక్షల పింఛన్లు తొలగించారని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా అని చేప్పి రూ. 7 వేలు ఇచ్చి రైతులను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో రూ . 10 లక్షలు కోట్లతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని, సమర్థవంతమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారని ఉన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు శ్రామికవేత్తలు రాలేదని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని వెయ్యి అడుగు గొయ్యి తీసి అందులో కప్పి బయటకు రాకుండా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయి పోటీ లు 2025

**భీమునిపట్నం, జూలై 3, మేజర్న్యూస్:** పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి విశాఖ జిల్లాలో గల అన్ని యాజమాన్యంలో గల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ మండలాలకు చెందిన మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేయునది  పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామరాజు ఆదేశాల మేరకు ప్రపంచ జనాభా దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు పాఠశాల/క్లస్టర్ స్థాయిలో పెయింటింగ్ వ్యాసరచనలలో పోటీలను జూలై 7వ తేదీన నిర్వహించి ప్రధమ స్టానంలో నిలిచినా విజేతలను జూలై 9వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు డైట్ భీమునిపట్నం నకు గైడ్ టీచర్తో పంపగలరు.  పోటీలు నిర్వహించవలసిన ఇతివృత్తాలు /థీమ్లు, 1. పెయింటింగ్ (పొగాకు మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ) 2.వ్యాసరచన (లింగ సమానత్వము మరియు గౌరవం )తెలుగు /ఆంగ్లంలో అనుమతించబడును, పై పోటీలకు సంబంధించిన సామగ్రి విద్యార్థులు తామే సమకూర్చుకోవాలి.  జిల్లా స్థాయిలో పై రెండు అంశాలలో వ్యక్తిగత  ప్రథమ..(1250/-) ద్వితీయ (1000/-) తృతీయ(750/-)స్థానాల్లో గల విజేతలకు నగదు బహుమతి అందజేయబడును.(ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థి మాత్రమే )వివరాలకు బి. సునీత, 9704719772,  షేక్.అల్లాద్దీన్,9885941559 సంప్రదించాలని డైట్, ప్రధాన ఆచార్యులు కోరారు.

# కూటమిపాలనపై కరపత్రాలు పంపిణీ



**ఆరిలోవ, జులై 3, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా  చంద్రబాబునాయుడు , విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు  వెలగపూడి రామకృష్ణ బాబు  ఆదేశాల మేరకు 11వ వార్డులో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు , ఆధ్వర్యంలో గాంధీనగర్ బూత్ నెంబర్ -46 కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం  కాలంలో సూపర్ సిక్స్ లో భాగంగా ప్రజలకు ఇచ్చిన పథకాలను ప్రజలకు చెప్పి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి పేపర్ నాయుడు, సీనియర్ నాయకులు ఎం. కృష్ణంరాజు, ఎం. అప్పారావు, మహిళా నాయకురాలు రేఖా జ్యోతి, రావాడ జయ,చందక లలిత, సీత, తదితరులు పాల్గొన్నారు.

# అవంతిలో ప్లాస్టిక్ నిషేధం పైన అవగాహన కార్యక్రమం



**భీమునిపట్నం, జులై 3, మేజర్న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రీ ప్లాస్టిక్ డే సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు మరియు ఎస్.ఐ కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగినది.  ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగము వలన కలిగే అనర్ధాలను  గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ , డైరెక్టర్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్,  ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, మెకానికల్ అధ్యాపకులు ప్రదీప్  మరియు ఎలక్ట్రికల్ అధ్యాపకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# సోలార్తో అతి తక్కువ ధరకే విద్యుత్



**గాజువాక, జూలై 3,మేజర్న్యూస్:** సోలార్ వల్ల అతి తక్కువ ధరకే విద్యుత్ లభిస్తుందని ఎ.పి.ఈ పి డి సి ఎల్  ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు అన్నారు . గురువారం గాజువాక ఆర్ ఆర్ ఆర్ కేంద్రం లో సోలార్ రూ ఫ్ టాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఈ ఈ బి.కె నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా సోలార్ రూ ఫ్ నిర్మించుకుంటే విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు .ఈ పథకం ద్వారా గృహ వినియోగ దారులు సోలార్ రూ ఫ్ టాప్ నిర్మించుకుంటే అతి తక్కువ వడ్డీకే బ్యాంక్ రుణం లభిస్తుందని అన్నారు . సోలార్ రూ ఫ్ టాప్ వల్ల గృహ వినియోగ దారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు . గృహ వినియోగ దారులు సోలార్ రూ ఫ్ టాప్ లు నిర్మించుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలని సూచించారు . 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె .స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఈ పార్ధ సారథి, ఏ.ఈ రామ కృష్ణ , జోనల్ కమిషనర్ శేషాద్రి ,టీడీపీ నాయకులు పుచ్చా విజయ్ కుమార్ , బి.జె.పి నాయకులు  సి ర స పల్లి నూక రాజు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో చంద్రంపాలెం హై స్కూల్



**మధురవాడ, జూలై 3, మేజర్న్యూస్:** పేరు గొప్ప ఊరు దిబ్బ లా ఉంది చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పరిస్థితి. ఈ స్కూల్ కి రాజకీయాలు చేరినంత వేగంగా అభివృద్ధి మాత్రం చేరుకోవడం లేదు. స్కూల్ ను తమ అవసరాలకు వాడుకోవడమే తప్ప స్కూల్ గురించి పట్టించుకునే నాధుడే లేడు.మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత హైస్కూల్లో ఏపీలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ హైస్కూల్లో 120మంది ఉపాధ్యాయులు 3200 మంది విద్యార్థులు ఉన్న ఈ హై స్కూల్ రాష్ట్రంలోనే గుర్తింపు పొందింది.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మొదటిసారిగా ఈ స్కూలు సందర్శించారు. స్కూలుకు సంబంధించిన అవసరాలపై భరోసా ఇచ్చారు  అవి కార్యాచరణకు మాత్రం నోచుకోలేదు. స్కూల్లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లేదు. హై స్కూల్లో  టాయిలెట్స్ లేక మంచినీటి సదుపాయం లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇంతమంది విద్యార్థి  విద్యార్థులకు కనీసం ఒక 70 టాయిలెట్స్ నిర్మించాలి. కానీ ఇక్కడ విద్యార్థులకు 10 టాయిలెట్స్ కూడా లేవు  గత మూడు రోజులుగా  కురుస్తున్న వర్షానికి క్రీడా మైదానం చిన్న చెరువుల తయారయ్యింది. గత ప్రభుత్వంలో నాడు.నేడు  హై స్కూల్ కి భారీ నిధులను మంజూరు చేశారు కానీ ఈ క్రీడా మైదానం మోక్షం కలగలేదు.. హై స్కూల్ కి క్లాసులకి వెళ్లడానికి విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రీడా మైదానం నుండి క్లాస్ రూమ్ లకు వెళ్లాలంటే బురద లో నడుచుకుంటూ వెళ్ళాలి భుజాలపై బ్యాగులు పెట్టుకొని ఈ బురదలో నడిచి వెళితే కాళ్లు జారడం పడి పోవడం ఖాయం  రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన పాఠశాలలో ఒకటిగా నిలిచిన స్కూలుకి ఇంత దౌర్భాగ్యం ఏమిటని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యా శాఖ ఉన్నత అధికారులు కలెక్టర్ నాయకులు ఈ స్కూల్ పై ప్రత్యేక శ్రద్ధ చూపి ఏపీ లోనే ఈ స్కూల్ ని అగ్రస్థాయికి తీసుకెళ్తారని స్థానికులు కోరుతున్నారు.

# విశాఖ సెంట్రల్ జైల్లో డి-అడిక్షన్ సెంటర్ ప్రారంభం



**ఆరిలోవ, జూలై 3, మేజర్న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కారాగార సంస్కరణ సేవల ప్రధాన అధికారి  అంజని కుమార్, ఐపీఎస్  డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్. కోస్తా ఆంధ్రా రేంజ్  ఎం. ఆర్. రవి కిరణ్ తో కలిసి విశాఖ కేంద్ర కారాగారం విచ్చేశారు.  ముఖ్య అతిధులను కారాగార అధికారులు సిబ్బంది ఘనంగా స్వాగతించి, గౌరవ వందనాలు సమర్పించారు. అనంతరం  అంజనీ కుమార్, ఐపీఎస్ కారాగార అధికారులు  సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించికారాగారం పరిసరాలలో పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రశంసించారు. సిబ్బంది 24 గంటల పర్యవేక్షణ అవసరమని, ఉద్యోగులంతా నిబద్ధతతో పనిచేయాలన్నారు. అనంతరం  కారాగారంలోని అన్ని బ్లాకుల తనిఖీ నిర్వహించి, ఖైదీలతో ప్రత్యక్షంగా మట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీల నైపుణ్యాభివృద్ధి పునరావాసంపై, ఎక్కువ దృష్టి సారించాలనీ, కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా, కారాగార ఉత్పత్తుల విక్రయాలను పెంపొందించాలని. స్పష్టమైన లక్ష్య ప్రణాళికలతో నైపుణ్యాభివృద్ధికి పని చేయాలనీ ఆదేశించారు. ఖైదీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కూడా పలు సూచనలు ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కారాగార  సంస్కరణ సేవల ప్రధాన అధికారి అంజని కుమార్ ఐపిఎస్ కేంద్ర కారాగారం  ఆసుపత్రి బ్లాకులో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించారు.  ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ



**అక్కయ్యపాలెం, జూలై 3, మేజర్న్యూస్:** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త  కె.కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఈ నెల 05వ తేదిన  బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' పేరుతో...  చంద్రబాబులి మేనిఫెస్టోను గుర్తు చేస్తూం" జిల్లా పార్టీ సమావేశం  నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయి నుంచి వార్డు, గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ,బర్కత్ అలీ,శశికళ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు,నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమాకు సన్మానం



**విశాఖపట్నం, జూల్కె 3, మేజర్న్యూస్:** విశాఖ మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత ఎం వి వి ఎస్ మూర్తి జయంతి వేడుకల్లో మాజీ కార్పొరేటర్, జనసేన పార్టీ నాయకులు బోదిలపాటి ఉమాకు సత్కరించారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్, విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇరువురు కలిసి ఉమాకు సాలువతో సన్మానించారు.

## ర్యాలీలు,ఊరేగింపులు,నిరసనలు,బంద్‌లు నిర్వహణకు పోలీసు వారి ముందుస్తు అనుమతిలు తప్పనిసరి




**టెక్కలి, జులై 3, మేజర్‌న్యూస్:** టెక్కలి సబ్ డివిజన్ వ్యాప్తంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్ లు నిర్వహణకు సంబంధిత పోలీసు వారి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అని శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్), శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ డివిజన్ ఇంచార్జ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఓ పత్రిక ప్రకటన జారీ చేశారు. శాంతి భద్రతలు పరిరక్షణలో బాగంగా టెక్కలి సబ్ డివిజన్ లో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, నిరసనలు, బంద్, ధర్నాలు నిర్వహించాలనుకునే రాజకీయ పార్టీలు వారు, మత సంస్థలు,కుల సంఘాలు,ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు,ఉద్యోగ సంఘాలు,మరే ఇతర సంఘాల వారు ఒక వారం రోజుల ముందుగా ఆ ప్రాంత పరిధిలో పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్.ఓ వారికి వివరాలు, సమాచారం అందించి తెలిపి, పోలీస్ సబ్ డివిజనల్ అధికారి వారు నిర్దేశించిన అనుమతులను, ముందుస్తుగా తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వ్యక్తులు వారి యొక్క వివరాలు, ఎందుకు నిర్వహిస్తున్నారు, ఎంతమంది వస్తున్నారు, ప్రారంభ సమయం,ముగింపు సమయం,రూట్, స్తలం ఇలా పలు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎవరైనా సభలు, సమావేశాలు,ర్యాలీలు,ఊరేగింపులు నిర్వహించేవారికి అడిషనల్ ఎస్పీ శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ డివిజన్ ఇంచార్జ్ కొన్ని సూచనలు చేశారు. అనుమతుల కొరకు పోలీసు వారి మార్గదర్శకాలు. సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించాలనుకొనే వారు వారి పూర్తి వివరాలను (పేరు, చిరునామా, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ మొదలగునవి) పోలీస్ వారికి అందించాలి. సంబంధిత(ఎస్ హెచ్ ఓ) అధికారుల వద్ద సభలు/ఊరేగింపులు/ర్యాలీ లు నిర్వహించడానికి దరఖాస్తు చేసుకునే దరఖాస్తు ఫారమ్ అందుబాటులో ఉంటుంది. కార్యక్రమం యొక్క తేదీ, సమయం, ప్రదేశం, ప్రదేశం యొక్క యజమాని అనుమతి పత్రం, ప్రదేశం వద్ద తీసుకునే భద్రత ఏర్పాట్లు, కార్యక్రమానికి వచ్చే మార్గాల వివరాలు.కార్యక్రమానికి హాజరయ్యే వ్యక్తులు వివరాలు, వారు వచ్చే మార్గం, వారి వెంట వచ్చే వాహనాల వివరాలు తెలపాలి. కావున ఈ విషయాన్ని టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు దృష్టిలో పెట్టుకుని పోలీస్ వారికి సహకరించాలని శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి సబ్ డివిజన్ ఇంచార్జ్ తెలిపారు.అనుమతులు తీసుకోకపోయినా, నియమ,నిబంధనలు ఉల్లంఘించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

## వైకాపా విస్తృత స్థాయి సమావేశంకు అధిక సంఖ్యలో తరలి రావాలి

**దాసరి కిషోర్**



**సీతానగరం, జూలై 3, మేజర్ న్యూస్:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 గంటలకు పార్వతీపురంలో నిర్వహించనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు మండలం నుంచి నాయకులు,కార్య కర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని మండల వై కా పా యువజన అధ్యక్షుడు దాసరి కిషోర్ తెలిపారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షి త్ రాజు అధ్యక్షతన జిల్లా వైఎస్ ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈసమావే శముకు ముఖ్య అతిథులుగా శాసన మండలి ప్రతిపక్ష నేత,మాజీ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, పార్టీ రీజినల్ కోఆర్డినేర్,మాజీ మంత్రి వర్యులు కురసాల కన్నబాబు పాల్గొం టున్నారన్నారు. అదే విధంగా మాజీ మంత్రు లు, పార్లమెంట్ పరిశీల కులు, ఎంపీ, ఎమ్మెల్సీ,నియోజకవర్గ సమన్వయ కర్తలు, మాజీ ఎమ్మెల్యే లు అలజంగి జోగారావు. ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. మండ లం నుంచి అధిక సంఖ్యలో నాయ కులు, కార్యకర్తలు, విస్తృతస్థాయి సమావేశానికి తరలి రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**భీమునిపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** తాటితూరు పాఠశాలల్లో పనిచేస్తూ ఈ మధ్య జరిగిన ఉపాధ్యాయ బదిలీల్లో తాటితూరు నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులను మరల తాటితూరు పాఠశాలకు పిలిపించి వారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అందరూ కలిసి ఘనంగా సన్మానించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయులు ఎవరికి కేటాయించిన పనులు వాళ్ళు క్రమశిక్షణతో ,పద్ధతి ప్రకారం పని చేసి పాఠశాలకు, ఊరికి, అదే విధంగా విద్యార్థులకు వన్నెతెచ్చారని, శతశాతం కష్టపడి పనిచేస్తూ పిల్లల్లో ఉన్నటువంటి సృజనాత్మ శక్తిని వెలికి తీసి వారికి ఎన్.ఎం.ఎం.ఎస్, త్రిబుల్ ఐటీ సీట్లు వచ్చే విధంగా కృషి చేయడం, పాఠశాల ఎన్రోల్మెంట్ పెంచడం మరియు టెన్త్ క్లాసులో హైయెస్ట్ మార్కులు వచ్చే విధంగా ప్రయత్నించారని తెలిపారు. ఇదేవిధంగా ఇప్పుడు తాటి తూరుకు వచ్చిన ఉపాధ్యాయులు కూడా గత చరిత్రను గుర్తు చేసుకొని కష్టపడి పని చేసి పాఠశాలకి మంచి పేరు తెస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు. మాజీ పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి, హిందీ పండితులు టి .ఎస్ .వి. ప్రసాద రావు మాట్లాడుతూ ఇప్పటివరకు విద్యార్థులు లేదా దాతలు పాఠశాలకు బీరువాలు, ఫర్నిచర్ ని కానుకగా ఇచ్చేవారని, ఇకనుండి ఉపాధ్యాయుల కూడా పాఠశాలకు ఫర్నిచర్ను సమకూర్చాలని ఉద్దేశంతో, దృఢ సంకల్పంతో బదిలీ అయిన ఉపాధ్యాయులందరం కలసి పాఠశాలకు ఫర్నిచర్గా ఒక బీరువాని ఈ రోజున ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగినదని అన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లినటువంటి ఉపాధ్యాయులు అందరూ కూడా వారి వారి యొక్క పాఠశాలలకు అవసరమైన ఏదో ఒక ఫర్నిచర్ గాని పాఠశాలకు ఉపయోగపడేటువంటి ఏదో ఒక వస్తువు బహుమతిగా అందజేస్తే గుర్తుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు టి.ఎస్.వి. ప్రసాదరావు, వి శ్రీనివాస్, కే ప్రభావతి, కృష్ణవేణి, సునీత విజయ్ కుమారి, చంద్రశేఖర్, అప్పలనాయుడును సన్మానించినట్లు ప్రస్తుత కార్యదర్శి టి. ఏ .సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థుల బృందం పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## పీవీఎన్ మాధవ్ ఘన స్వాగతం



**అక్కయ్యపాలెం, జూలై 3, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పీవీఎన్ మాధవ్ మొట్టమొదటి సారిగా విశాఖపట్నం నగరానికి విచ్చేశారు. ఈ సందర్భంగా విశాఖఉత్తర నియోజకవర్గ లో ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి విష్ణు కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, పార్టీ ఐక్యతను మరియు ఉత్సాహాన్ని చాటిచెప్పారు. పీవీఎన్ మాధవ్ తన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నారని, పార్టీ కార్యకర్తలు గర్వించేలా రాష్ట్రంలో బీజేపీ బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ర్యాలీలో సహచర బీజేపీ ఎమ్మెల్యే ఈశ్వర్ రావు , జిల్లా అధ్యక్షుడు పరసురమరాజు , సురేష్ బాబు, శ్యామల దీపికా, సునీల్, వంశీ యాదవ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ రాష్ట్ర వ్యవహారాలకు నూతన ఊపిరి లభించినట్లుగా గుర్తించబడింది. మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం కావాలని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

## కాలి బూడిదైన గోమాతలు



**పద్మనాభం, జులై 3, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం మద్ది గ్రామంలో బుధవారం రాత్రి 8:00 గంటల ప్రాంతంలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో పక్క పక్కనే ఉంటున్న కనకల పైడిరాజు, కనకల బంగారు నాయుడుకి చెందిన రెండు పాకల్లో మంటలు వ్యాపించగా అందులో నాలుగు పాడి ఆవులు, మూడు చిన్న దూడలు చిక్కుకున్నాయి. అందులో మూడు ప్రమాదం నుంచి బయటపడగా, ఒక దూడ, మూడు ఆవులు సజీవ దహనం అయ్యాయి. అయితే రైతు ఇచ్చిన సమాచారం మేరకు తమ ఇంటి నుండి కల్లాలకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుందని, అక్కడనుండి ఆవులకు దానాలు తెచ్చుకోలేక బుధవారం సాయంత్రం తమ పశువులకు దాన పాకలో కట్టెల పొయ్యి మీద ఉడక బెట్టానని తర్వాత దాన్ని పూర్తిగా అరిపివేసి ఇంటికి వెళ్లి పోయామని, తర్వాత చూస్తే ఇంత ఘోరం జరిగిపోయిందని రైతు కనకల బంగారు నాయుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అక్కడికి వచ్చినటువంటి స్థానిక ప్రజలు ఇలాంటి దారుణమైన ఘటన ఎప్పుడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు .

## బాల్యదశలోనే బూస్టర్ల అవసరం

**- పునరుద్ఘాటిస్తోన్న ప్రజారోగ్య నిపుణులు డాక్టర్ రాజా రమేష్**



**విశాఖపట్నం, జూలై 3, మేజర్‌న్యూస్:** చిన్నతనంలో మనం అందించే ఇమ్యునైజేషన్ షెడ్యూల్ మన పిల్లల ఆరోగ్యానికి పునాది వేస్తుంది. మనం ఆ పునాది లపై మరింత రోగ నిరోధక శక్తి నిర్మించాలి" అని విశాఖపట్నంలోని లోటస్ హాస్పిటల్స్‌లో పీడియాట్రిషియన్, లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ కెవి రాజా రమేష్ అన్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయస్సులో బూస్టర్‌లు ఆ ముందస్తు రక్షణను బలోపేతం చేయడానికి మరియు అది పాఠశాల సంవత్సరాలలో కొనసాగేలా చూసుకోవడానికి అవసరం" అని ఆయన జోడించారు. "ఐఏపి ఈ కాలాన్ని కీలకమైనదిగా గుర్తించింది , డిపిటి, పోలియో వంటి కీలక వ్యాక్సిన్‌లకు బూస్టర్‌లను సిఫార్సు చేస్తుంది. ఈ మార్గదర్శకత్వాన్ని అనుసరించడం రోగనిరోధక శక్తి క్షీణించకుండా నిరోధించడంలో సహాయపడుతుంది, వ్యాధి నియంత్రణలో మనం సాధించిన పురోగతిని కాపాడుతుంది." ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్న వేళ, అనేక పాఠశాలలు తాజా ఆరోగ్యం , టీకా రికార్డులను అడగడం ద్వారా తల్లిదండ్రులకు సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకేసారి చేసే పని కాదు. ఇది మనం ఆరోగ్యంగా ఉండటానికి అనుసరించాల్సిన ముఖ్య అంశం. పాఠశాలకు వెళ్లక మునుపే, మీ బిడ్డ పూర్తిగా రక్షించబడుతున్నారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.

## రోడ్లు కాదు.... నరకానికి దారులు...



**పద్మనాభం, జులై 3, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జన్మస్థలం అయిన పాండ్రంగి గ్రామంలో స్థానిక గ్రామస్తులె కాక చుట్టుపక్కల సుమారు 20 గ్రాముల ప్రజలకు మరియు రైతులకు తాము పండించిన పంటలను విక్రయించడానికి ఆనందపురం మార్కెట్ కు చాలా దగ్గర రహదారి ,చుట్టుపక్కల ప్రాంతాల నుండి విశాఖపట్నం కి వెళ్లే ఉద్యోగులకు, రోజువారి కూలీలకు చిరుతగట్టు రోడ్డు చాలా దగ్గర మార్గము . ఈ రోడ్డు అందుబాటులోకి వచ్చి చాలా ఏళ్ళు అవుతున్నా గత నాలుగేళ్ల నుండి పూర్తిగా పాడైపోయింది. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లిన కూడా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను అత్యవసర పరిస్థితిలో కే జి హెచ్ కు తీసుకెళ్లే సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరుతగట్టు రోడ్డుకు గుంతలైన పూడ్చండి అని స్థానికులు, వాహన సాధకులు వేడుకుంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు నుండి ఎటువంటి స్పందన లేదని , కనీసం అధికారులు అయినా స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేసి మాకు సహకరించగలరని స్థానికులు వేడుకుంటున్నారు.

## ఘనంగా ఉత్తరాంధ్ర వ్యవహారాలు ఇంచార్జ్ సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు



**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమారు సోదరుడు ఉత్తరాంధ్ర వ్యవహారాలు ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ జన్మదిన చోడపల్లి సర్పంచ్ గండిబోయిన భాను వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన సైనికులతో కలిసి సర్పంచ్ కేక్ కట్ చేశారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు వడిశల సురేష్ గెద్దాడు నూకరాజు,గంజి రామకృష్ణ ఇల్లా లోకనాథం కాకి నూకరాజు, కాకి అప్పారావు కర్రి బుజ్జి వడసెల నాగేశ్వరరావు అనుసూరి రమణ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిను కలిసినా దూళి వెంకీ



**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** టరాష్ట్ర యువజన విభాగం మీటింగ్లో కేంద్రం తాడేపల్లి వైసీపీ పార్టీ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని కలిసి మండలంలో ఉన్న సమస్యలపై వివరించిన రాంబిల్లి మండల యువజన అధ్యక్షులు దూళి వెంకీ వివరించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సియద్రి బుజ్జి అచ్చుతాపురం మండల అధ్యక్షులు కారుకొండ శ్రీను గంగోలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుందరపు సతీష్ జన్మదిన వేడుకలు



**మునగపాక, జూలై 3, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జనతా గ్యారేజ్ లో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు కాంద్రేగుల పరదేశిరావు సంధ్య దంపతులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సుందరపు సతీష్ కుమార్ మాట్లాడుతూ మా రాజకీయ ప్రస్థానం మునగపాకలో ఈ జనతా గ్యారేజ్ నుంచి ప్రారంభించామని, మండలంలో అనేకమంది సుందరపు అభిమానులను సంపాదించుకోగలిగామని, దీనంతటికీ కారణం మీరు చూపించే అభిమానాలే మాకు శ్రీరామరక్ష అని అన్నారు,అనంతరం పేదలకు చీరలు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు, అలాగే నాగులపల్లిలో మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కర్ జన సైనికులు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం, 250 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, 50 మందిని కంటి ఆపరేషన్కు శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి పంపించారు, అలాగే బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సాయిబాబా గుడి సన్నిధానంలో సుమారు 300 మందికి అన్న సమారాధన నిర్వహించారు,జనసేన కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో టెక్కలి పరశురాం, దొడ్డి శ్రీనివాసరావు, ఏవి సత్యనారాయణ, మొల్లేటి సత్యనారాయణ,కోరుకొండ ప్రసాద్, కాంద్రేగుల చంద్రమోహన్, ఆడారి శ్రీకాంత్, ఎల్లపు సంతోష్, వేగి కృష్ణ,ఆడారి గోవిందు, కర్రి వాసు, మొల్లేటి ఆనంద్, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, పల్లె నర్సింగ్ రావు,కాంద్రేగుల గాంధీ, కోయిలాడ గంగాధర్ అల్లవరపు రమణబాబు, వీర మహిళలు కురు సరోజినీ, రంగాల సరస్వతి, సుందరపు ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## యువత శక్తే భవిష్యత్ బలమవ్వాలి

### : జగన్‌ను కలిసిన సియద్రి బుజ్జి



**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ సమావేశం మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అచ్చుతాపురం నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సియద్రి బుజ్జి హాజరయ్యారు.సమావేశం అనంతరం బుజ్జి, పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా నేతల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై పార్టీ మరింత దృష్టి పెట్టాలి. ఉద్యోగాల కోసం వలసలు తప్పనిసరి కాకుండా చేయాలి," అని బుజ్జి అభిప్రాయపడ్డారు. యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, శిక్షణా శిబిరాలు, స్థానిక స్థాయిలో క్యాంపులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు, మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అచ్చుతాపురం మండల అధ్యక్షుడు కారుకొండ శ్రీను, గంగోలి రాంబిల్లి మండల యువజన అధ్యక్షుడు ధూళి వెంకీత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం



**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** రాష్ట్రం బాగుండాలి అంటే రైతు బాగుండాలి వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం నిజం చేసిందని రైతులకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని స్థితిలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఉందని వైఎస్ఆర్ పార్టీ రాంబిల్లి మండలం యూత్ అధ్యక్షులు ధూళి వెంకీ అన్నారు గత వైఎస్ఆర్ ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను స్పష్టం చేశారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత మేలైన పాలన చేశారు రైతులకు సంతోషం పట్ల నిబద్ధతను నిరూపించుకున్నారు అన్నారు ఆయన పరిపాలనలో రైతులు తమ ఉత్పత్తులకు అవసరమైన ధరలను పొందారు ఇది ఆయన అంకితభావానికి నిదర్శనం ఈ కూటమి ప్రభుత్వం రాష్ట్ర రైతులకు కనీసం గిట్టుబాటు ధరలు కూడా అందించలేకపోవడం నిజంగా ఇది రాష్ట్రానికి వెన్నుముూత ఆయన వ్యవసాయ వర్గం పట్ల వారికి అవగాహన సద్ద లేదని స్పష్టంగా చూపిస్తుంది అని అన్నారు వైఎస్ఆర్సిపి హాయంలో గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు ఆర్బికే ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించబడ్డాయని గుర్తు చేశారు సజీవుగా సాగెందుకే వేట మూడు విడుదలలో రైతు భరోసాతో తోడ్పడింది రైతులకు అవసరమైన ఎరువులు పురుగుమందులు దానిమీద విత్తనాలను ఇంటి వద్దకే అందజేసేవారు అని అన్నారు అంతే కాకుండా ఏ పంటకు ఏ తెగులు సోగిన ఆర్ బీకే సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన సూచనలు సలహాలు అందజేయాలని తెలిపారు . ప్రకృతి వైపరీతిరా పట్ల దెబ్బతిన్న పంటలకు వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ ఉచిత పంటలకు బీమా అందించే ఆదుకొందనే వెల్లడించారు పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించింది కూడా జగనన్న ప్రభుత్వమే సృష్టించేశారు మేనిఫెస్టో 12,500 చెప్పినప్పటికీ జగనన్న ప్రభుత్వం 13 500 అందించారని గుర్తు చేశారు దళారుల ద్వారా రైతులు ఉద్దేశంతో జగన్ విత్తనం నుండి విక్రమ్ దాకా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అండగాలిచారని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారీ వ్యవస్థకు అవకాశం లేకుండా చేశారు అన్నారు రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతలు ప్రభుత్వం తీసుకుని బీమా రక్షణ కల్పిస్తూ ఒక సీజన్ 16 అదే సీజన్ రాకముందు ఉచిత పంటల భీమా రూపంలో అందించారన్నారు ఈ చంద్రబాబు కూటమి ప్రభుత్వంలో కల్తీ ఎరువులతో రైతులు దేవుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులకు రుణమాఫీ చేస్తారని బూటకపు మాటలు చెప్పి అధికారులకు వచ్చిన తర్వాత రైతులను అన్ని విధాల గుండుకోత చేశారని దోష పెట్టారు తనకు తాను వెజినరీ అని చెప్పుకునే చంద్రబాబుకు అన్నం పెట్టే రైతులంటే ఎప్పుడు చులకన అని ఆయన తెలిపారు ఆదరణ లేని ఫోటోలు ప్రభుత్వం చేతులెత్తేసింది బడ్జెట్లోనూ రైతుల నోట్లో మట్టి కొట్టింది అని విమర్శించారు తామా అధికారంలోకి రాగానే ప్రతి రైతు కుటుంబానికి 20000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని సూపర్ సిక్స్ తో కూటమి పార్టీ హామీ ఇచ్చారని రైతులు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని పంటలకు సరసమైన న్యాయమైన ధరలందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని రాంబిల్లి మండల యూత్ అధ్యక్షులు ఓ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## మీ అభివృద్ధి ఫోటోలు కేనా, ప్రజల కాదా..

### ఇంతేనా అభివృద్ధి?.. ఇది సంక్షేమమా?.



**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మోసయ్యపేట లో ఓ చిన్న వాన పడితే చాలు. ఇల్లు మధ్యలో నీరు నిలుస్తోంది. బాలలు బడికి వెళ్లలేరు వృద్ధులు బయటకు రాలేరు. ఇంటి ప్లేట్ల దగ్గరే వర్షపు నీరు మడిసిపడుతోంది. కానీ అధికారుల కన్ను పడడం లేదు! ప్రజాప్రతినిధుల పరవశం మాత్రం తగ్గడం లేదు. ఎన్నికల సమయంలో ఓటుకు మాలా వాగ్దానాల పల్లకీలు. ఇప్పుడు సమస్యల మధ్య వాసనలతో బతుకుతున్నారు ప్రజలు! మోసయ్యపేట ప్రజల ప్రశ్న:ఒక్క వానకే మునిగిపోయే ఈ దుస్థితి మాకేనా?

## కల్తీ మద్యం తయారీదారుల వివరాలు బయటపెట్టి కఠినంగా శిక్షించాలి: ఐద్వా




**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** కల్తీ మద్యం తయారీదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అచ్చుతాపురం ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్ .లక్ష్మి డిమాండ్ . అచ్చుతాపురంలో కల్తీ మద్యం నిర్వహిస్తున్నారని అంబారి పోలీసులు ప్రకటించారు నాసిరకమైన మద్యాన్ని స్పిరిట్ను తీసుకొచ్చి ఆరోగ్యాలను దెబ్బతీస్తున్నాయి ముందు, మత్తు పదార్థాలను రద్దు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి, మందు వంటి మత్తు పదార్థాలపై నిషేధించాలని కోరారు. అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని ఈ అక్రమ కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం స్పిరిట్ తయారు ఇలాంటి సంఘటనపై కఠినంగా చర్యలు ఉండాలని, బెల్ట్ షాపులు అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠినంగా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ మద్యం తయారీదారులు వెనక ఉన్న వారిపై కూడా చర్యలు ఉండాలని అన్నారు. బెల్ట్ షాప్ లో అరికట్టాలని మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలని,కల్తీ మద్యంపై సమగ్ర విచారణ చేయాలని తయారీదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు త్రిమూర్తులమ్మ, కాసులమ్మ ,మండల అధ్యక్షురాలు నారాయణమ్మ పాల్గొన్నారు.

## రవాణా కార్మికుల గర్జన: జులై 9 కీలక సమ్మె




**అచ్చుతాపురం, జూలై 3, మేజర్‌న్యూస్:** దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆటో, లారీ, బస్సు డ్రైవర్లు మరియు క్లీనర్లు తమ హక్కుల కోసం జులై 9న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మెలో పాల్గొని నిరసిస్తున్నారు. అచ్యుతాపురంలో ఆటో, లారీ, బస్సు డ్రైవర్లతో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. రాము, మండల కన్వీనర్ కే. సోమనాయుడు పాల్గొన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన డీజిల్ ధరలు, ఇన్సూరెన్స్, చలనా చార్జీల పెంపు మరియు న్యాయ సన్నిహిత చట్టంలోని సెక్షన్ 16(1,2) వంటి విధానాలు డ్రైవర్లపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నాయని వారు తెలిపారు. ఈ విధానాలు రవాణా రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడంలో భాగమని, డ్రైవర్లు, కార్మికుల జీవితాలపై ప్రతికూల ప్రభావం కలుగుతున్నాయని వారు హెచ్చరించారు. అందుకే ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో రవాణా రంగ కార్మికులు తమ హక్కుల కోసం పాల్గొని నిరసిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కరి.నాయుడు, ఆనందు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.